ప్రజాశక్తి

గురువారం 12 సెప్టెంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

గిరిజనుల అభివృద్ధే లక్ష్యం

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

గిరిజనుల అభివద్దే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహ అభియాన్ (పిఎం జన్‌మన్) పథకాన్ని పటిష్ఠంగా అమలు జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని చిన్న గుడిపాడులో రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు కార్యాలయంలో ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకం అమలుపై మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శాఖల వారీగా చేపట్టిన పనులు, పురోగతిపై సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనుల అభివద్దే లక్ష్యంతో గిరిజనులు, చెంచులు నివసిస్తున్న హాబిటేషనల్లో సురక్షితమైన గహాలు, స్వచ్ఛమైన తాగునీరు, మెరుగైన ఆరోగ్య సంరక్షణ, విద్య, పోషకాహారం, రహదారి మరియు టెలికమ్యూనికేషన్స్ కనెక్టివిటీ, స్థిరమైన జీవనోపాధికి అవకాశాలతో వివిధ శాఖలకు సంబంధించిన 11 ఇండికేటర్స్‌ను కేంద్ర ప్రభుత్వం నిర్దేశించినట్లు తెలిపారు. ఆ ఇండికేటర్స్‌ను సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగులాడేలా కషి చేయాలన్నారు. ఆయా శాఖల ద్వారా చేపట్టిన పనులను క్షేత్ర స్థాయిలో ఎంపిడిఒలు పరిశీలించాలన్నారు. గిరిజనులు నూరు శాతం ఆధార్ కార్డులు కలిగేలా ▶ 2లో

ఖరీఫ్ సాగు.. 45 శాతమే..

- అడపాదడపా వర్షాలతో ఇక్కట్లు
- సాధారణ వర్షపాతం నమోదైనా పదును కాని భూములు

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

ఖరీఫ్ సాగు ముందుకు సాగలేదు. ఒకవైపు వర్షాలు, వరదలతో నీటి సమస్య లేదనిపిస్తోంది. సకాలంలో పదునుకు సరిపడా వర్షం పడనందునే పంటల సాగు ముందుకు సాగలేదని రైతులు చెబుతున్నారు. అన్నీ నెలల్లో సాధారణ వర్షపాతమే నమోదైంది. ఆరంభంలో విత్తనాలు వేసేందుకు పదును అయ్యేస్థాయిలో వర్షాలు లేవు. అప్పుడప్పుడు కురిశాయి. ఈ నెలలోవచ్చిన వర్షపాతం చూస్తే సాధారణ వర్షపాతంగా తేలింది. పంటల సాగుకు మాత్రం ఇది చాలదు. ఖరీఫ్‌లో సాధారణ పంటల విస్తీర్ణం 4,99,757 ఎకరాలు. ఇప్పటి వరకూ 2,24,944 ఎకరాల్లో పంటల సాగు అయినట్లు వ్యవసాయశాఖ గణాంకాల ఉన్నాయి. ఏ పంట కూడా పూర్తి స్థాయిలో సాగు కాలేదు. ప్రస్తుతం కురిసిన వర్షాలకు సాగులో పైర్లన్నీ ఆశాజనకంగానే ఉన్నట్లు జెడిఎ శ్రీనివాసరావు వెల్లడించారు. రెండు మూడు రకాల పంటలు మాత్రం సాధారణ విస్తీర్ణం మించి సాగయ్యాయి. మొక్కజొన్న 2,464 హెక్టార్లకుగానూ 2,689.04 హెక్టార్లలో వేశారు. కొర్ర 1,373 హెక్టార్లకు గానూ 2, 243.22 హెక్టార్లలో అంటే 163 శాతం సాగయింది. నువ్వు 2,790 హెక్టార్లకు గానూ 3,384 హెక్టార్లలో వేశారు.121 శాతం సాగుగా ఉంది. మిగతావి 45 నుంచి ఆపైన ఉన్నాయి. వరి 14,078 హెక్టార్లకుగానూ 3,721.92 హెక్టార్లు వేశారు. సజ్జ 7,125కు గానూ 5,221, పెసర 1,061గానూ 272, మినుము 2,520గానూ 346, కంది 73,003 హెక్టార్లకుగానూ 37,077 హెక్టార్లలో సాగయింది. కీలకమైన కంది కూడా 51 శాతమే సాగయింది. వేరుశనగ 414 హెక్టార్లు, ఆముదం 829 హెక్టార్లు, పత్తి 10,353 హెక్టార్లు, పొగాకు 2.881 హెక్టార్లు, మిరప 7,188.51 హెక్టార్లు, ఫ్రెష్‌అండ్‌డ్రైఫ్రూట్స్ 4,686 హెక్టార్లు, టమోటా 326.99, కూరగాయలు 747.66, సామాజిక వనాలు 5990.33 హెక్టార్లలో సాగయ్యాయి. ఈ ఏడాది ఖరీఫ్ 45శాతమే జరిగింది. సగానికిపైగా విస్తీర్ణంలో పంటల సాగు లేకుండా పోయింది.ఉత్పత్తితో పాటు ఆర్థికంగా రైతులకు నష్టం జరిగింది. దీని ▶ 2లో

వర్షపాతం వివరాలు ఇలా....

నెల	సాధారణం	కురిసింది	తేడా
జూన్	57.9 మిమి	83.8	44.7 ఎక్కువ
జూలై	87.9 మిమి	82.8	5.8 తక్కువ
ఆగస్టు	92.4మిమి	98.3	6.4 ఎక్కువ
సెప్టెంబరు	128.5మిమి	156.7	బాగా అదనం

ఉల్లిధర పైపైకి

- కిలో రూ. 60
- రోజురోజుకు ధర పెరుగుతున్న వైనం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఉల్లి ధరలు సామాన్యులను కన్నీరు పెట్టి స్తున్నాయి. రోజురోజుకీ ధరలు పెరుగుతుండటంతో ప్రజలు కొనుగోలు చేయడానికి బెంబేలెత్తుతున్నారు. నాలుగు నెలల క్రితం కిలో ఉల్లి రూ.20 ఉండేది. ప్రస్తుతం రూ.60 చేరింది. అధిక వర్షాల కారణంగా దిగుమతులు తగ్గిపోవడంతో ఉల్లి ధరలు విఫరీతంగా పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు.

నిత్యావసరాల ధరలు రెక్కలు..

ఉల్లి లేకుండా ఏ వంట వండటం సాధ్యం కాదు. ఇటీవల వరుసగా పండగలు, జాతరలు నిర్వహిస్తుండటంతో ఖర్చులు తడిపి మోపెడు అవుతున్నాయని సామాన్యులు వాపోతున్నారు. శుభ కార్యాలతో పాటు పెద్దఎత్తున వంట కాలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సైతం ఉల్లిని వినియోగించాల్సిఉంది.

అదును చూసి నాసిరకం..

నాణ్యత కలిగిన మహారాష్ట్ర ఉల్లి కిలో రూ.60 పలుకుతోంది. కొందరు నాసిరమైన ఉల్లిని తెర పైకి తీసుకొస్తున్నారు. మార్కెట్లో ఉల్లి లేకపోవడంతో సామాన్యులు ఎలాగైనా కొనుగోలు చేస్తారని ఆటోల్లో తెచ్చి అమ్ముతున్నారు. ఉల్లి కొరత సాకుగా చూసి మైకుల్లో ప్రచారం చేస్తూ రోడ్డుపైనే విక్రయాలు చేస్తున్నారు. ఆ ఉల్లి మూడు రోజులు కూడా నిల్వఉండకపోవడంతో ▶ 2లో

కేంద్రం నుంచి నిధులు వచ్చేలా చర్యలు

కేంద్ర కమిటీ బృందం అధికారి, ఎంఇఎ డైరెక్టర్ వ్యాగ్ మోరే

ప్రజాశక్తి -కొల్లూరు, బాపట్ల జిల్లా

భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన బాపట్ల జిల్లాకు కేంద్రం నుంచి నిధులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని కేంద్ర కమిటీ బందం అధికారి, ఎంఒఎ డైరెక్టర్ వ్యాగ్ మోరే తెలిపారు. వరద నష్టాన్ని పరిశీలించేందుకు కేంద్రం బృందం బాపట్ల జిల్లాలో మంగళవారం పర్యటించింది. వరద నష్టంపై వేమూరులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించింది. నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నష్టం అంచనాలపై జిల్లా అధికారులతో కేంద్ర బందం అధికారులు సమావేశమయ్యారు. బాపట్ల జిల్లాలో జరిగిన నష్టం వివరాలను కేంద్ర బందానికి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి వివరించారు. వరద నష్టంపై ప్రాథమికంగా రూపొందించిన అంచనాల వివరాలను కేంద్ర బందానికి నివేదించారు. వరద విపత్తుతో నష్టపోయిన వారిని కేంద్రం ప్రభుత్వం ఆదుకుంటుందని కేంద్ర బందం అధికారి వ్యాగ్ మోరే చెప్పారు. ప్రత్యక్షంగా బాపట్ల జిల్లాలో పరిశీలించిన అంశాలను కేంద్రానికి నివేదిస్తామన్నారు.

24 లంక గ్రామాలు జలమయం

వరదల కారణంగా బాపట్ల జిల్లాలో తీవ్ర నష్టం వాటిల్లినట్లు జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురివడంతో ప్రకాశం బ్యారేజీ నిర్మించిన తర్వాత మొదటి సారి కష్ణా నది నుంచి 11.44 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చినట్లు కే8ంద్ర బందానికి తెలిపారు. 18 ప్రాంతాలలో కరకట్ట బలహీనంగా ఉండడంతో లీక్‌లు ఏర్పడినట్లు తెలిపారు. 24 లంక గ్రామాలు నీటిలో చిక్కుకున్నాయన్నారు. 13 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తొమ్మిది వేల మందిని తరలించినట్లు తెలిపారు. 9,225 కుటుంబాలకు 63 బోట్ల ద్వారా భోజనం, మినరల్ వాటర్ బాటిల్స్, కేక్, బిస్కెట్లు అందించామన్నారు. ఐదు రోజులపాటు వరద బాధితులకు వీటిని పంపిణీ చేశామన్నారు. ఎన్ డి ఆర్ ఎఫ్ బందాలు పలువురి ప్రాణాలను కాపాడారని తెలిపారు. వరద తగ్గడంతో యుద్ధప్రాతిపదికన రవాణా కోసం రహదారుల ▶ 2లో

లంక గ్రామాల్లో పర్యటిస్తున్న కేంద్ర బృందం

వరదల్లో దెబ్బతిన్న గృహాలను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

కేంద్ర నుంచి నిదులు వచ్చేలా చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

పునరుద్ధరణ, విద్యుత్ సౌకర్యం, తాగునీటి సరఫరా పనులు చేపట్టామని కేంద్ర బందానికి వివరించారు. వ్యవసాయ, ఉద్యానవన పంటలకు భారీగా నష్టం వాటిల్లిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. 32,771 మంది రైతులకు చెందిన 86,659 ఎకరాలలో వ్యవసాయ పంటలకు రూ.453 కోట్ల మేర నష్టం వాటిల్లిందన్నారు. 8,468 మంది రైతులకు చెంది న 11,537 ఎకరాలలో ఉద్యాన పంటలకు రూ.129 కోట్లు నష్టం వాటిల్లిందన్నారు. 7,943 గహాలు నీట మునిగాయని, రూ.9.52 కోట్లు నష్టం జరిగిందన్నారు. 202 కిలోమీటర్ల మేర పంచాయతీ రహదారులు దెబ్బతిన్నట్లు తెలిపారు. నష్టం విలువ రూ.96.23 కోట్లు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఆర్అండ్‌బి రహదారులు 191 కిలోమీటర్ల మేర దెబ్బతినగా రూ.382.54 కోట్ల నష్టం జరిగిందన్నారు. రెండు సబ్ స్టేషన్లు నీట మునిగి విద్యుత్ పరివర్తకాలు దెబ్బతినగా రూ.1.17 కోట్లు నష్టం జరిగినట్లుగా గుర్తించామన్నారు. 10 పశువులు మృతి చెందాయన్నారు. 888 ఎకరాలలో ఆక్వా సాగు దెబ్బతినగా రూ.10.17 కోట్ల మేర నష్టం జరిగిందన్నారు. 25 పాఠశాలల భవనాలు దెబ్బతినగా రూ.3.83 కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. బాపట్ల జిల్లాలో జరిగిన నష్టాన్ని కేంద్ర ప్రభుత్వానికి నివేదించి ఆదుకునేలా సహకరించాలని కోరారు. సమావేశంలో కేంద్ర బందం అధికారులు ఢిల్లీకి చెందిన ఎంఒఎఫ్ కన్సల్టెంట్ కౌల్, ఎంఒ ఆర్‌డి డిప్యూటీ సెక్రటరీ ప్రదీప్ కుమార్, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రకార్ జైన్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఉల్లి ధర పైపైకి

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలు ఖంగుతింటున్నారు. కుళ్లిన ఎర్రగడ్డలు తింటే అనారోగ్యం వచ్చే ప్రమాదముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వర్షాలు కురుస్తున్నందున కాలానుగుణ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, తాజా కూరగాయలు తినాలని వైద్యులు సూచిస్తున్నారు.

ధరలను చూస్తే భయమేస్తోంది

పాలువాయి శకుంతల, వేగినాటి కోటయ్య నగర్

ఉల్లి ధరలు విపరీతంగా పెరిగాయి. వరుసగా వస్తున్న పండుగలకు ఉల్లి ఎక్కువగా వినియోగించాల్సి వస్తుంది. నిత్యం ధరలు పెరుగుతుండటంతో కొనడమే మానేయాల్సిన దుస్థితి నెలకొంది. ధరలను అదుపు చేసేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి.

భారంగా మారింది: దూదేకుల గాలిబ్బి, యర్రగొండపాలెం

రోజు రోజుకు ఉల్లిపాయల రేటు మార్కెట్లో పెరుగుతుండడంతో వాటి కొనుగోలు భారంగా మారింది. ధర పెరిగినా కొనుగోలు చేయడం తప్పడం లేదు. అసలే పనులు లేక, చేతిలో చిల్లిగవ్వలేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న నేపథ్యం లో గోరుచుట్టుపై రోకలిపోటులా ఉల్లిధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి.

ఉల్లి ధరలు నియంత్రించాలి: టంగుటూరి సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి

ఉల్లి ధరలు తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి. ఇతర రాష్ట్రాల నుంచి ఉల్లిని దిగుమతి చేసుకోవాలి. ఒకేసారి 4, 5 కేజీలు కొనేవాళ్ల ప్రస్తుతం కేజీకే పరిమితమవుతున్నారు. పది రోజుల్లోనే కేజీకి రూ.25 పెరిగింది.

ఖరీఫ్ సాగు 45 శాతమే..

(మొదటిపేజీ తరువాయి)

నుంచి ఎలా బయటపడాలన్న దానిపై ప్రత్యామ్నాయ ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. రబీలో కీలకమైన వరితోపాటు పొగాకు, మిర్చి, శనగ వంటి వాణిజ్య పంటలపై ఎక్కువగా కేంద్రీకరించాలి. వాటిని ప్రోత్సహించడంతో రైతులు బయటపడే అవకాశం ఉంది.అందుకు మాగాణికి నీరు ఇవ్వాలి. దానిపైఇంకా నిర్ణయం తీసుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టలేదు.ఉమ్మడి జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నారు. సాగునీటిపై కొద్దిగా దృష్టిసారిస్తే రైతులకు మేలు చేసినట్లమవుతుంది. అందులో అద్దంకి ప్రాంతంలో మాగాణి సాగు చాలా కీలకంగా ఉన్నందున మంత్రి గొట్టిపాటి ఎక్కువ దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు. ఆయనే ఎక్కువ రోజులు సాగర్ కాలువలపైనా పర్యటించారు. ఆయన ఇపుడు వరద సహాయక చర్యల్లో ఉన్నారు. సాగునీటిపైనా మంత్రులు స్పందించాలి.ఖరీఫ్‌సాగు కూడా సగమే జరిగినందున రబీ పంటలకు ప్రోత్సాహం కల్పించాలి.

అధికారులకు అభినందనలు

ప్రజాశక్తి-పొదిలి: ఇటీవల నూతన బాధ్యతలు చేపట్టిన పొదిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్ వి వేమన, పొదిలి నగర పంచాయతీ కమిషనర్ పి శ్రీనివాసులును హబీబుల్లా బేగ్ సంస్థ కమిటీ సభ్యులతో కలిసి సమాజ సేవకుడు కరీముల్లా బేగ్ ఘనంగా సత్కరించారు. సిఐ మాట్లాడుతూ సేవే పరమార్థంగా భావించే మనస్తత్వం కేవలం కొద్దిమందిలో మాత్రమే ఉంటుందని, అలాంటి వారిలో కరిముల్లా బేగ్ ఒకరని అన్నారు. హబీబుల్లా బేగ్ స్వచ్ఛంద సేవ సంస్థను ఏర్పాటు చేసి ఎంతోమంది పేదలకు లక్షలాది రూపాయలు వెచ్చించి సేవలందిస్తున్న విషయాన్ని తెలుసుకున్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి

ప్రకాశం జిల్లా హనుమంతునిపాడు మండలం గాయం వారి పల్లి, వేములపాడు గ్రామానికి చెందిన గండూరి సుదర్శన్‌రావు, తండ్రి బాల చెన్నయ్యకు చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ వేములపాడు నుండి కనిగిరికి ఆటోలో వస్తుండగా కనిగిరి బస్టాంప్ వద్ద కవరు పడిపోయినది. డాక్యుమెంట్ నెంబర్ 5699/2023 ఈ నెంబర్ గల డాక్యుమెంట్స్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

గండూరి సుదర్శన్‌రావు,
తండ్రి బాల చెన్నయ్య, గాయం వారి పల్లి,
వేములపాడు గ్రామం,
హనుమంతుని పాడు మండలం,
ప్రకాశం జిల్లా.
సెల్ : 8247452641

శ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No.429/2024
IN
O.S.No.85/2024

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
మునగపాడు బ్రాంచ్ రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ ... వాది
Vs
బత్తుల వెంకటేశ్వర్లు మరియు ఒకరు ...ప్రతివాది
టు,
1వ ప్రతివాది) బత్తుల వెంకటేశ్వర్లు
తండ్రి వెంకటసుబ్బయ్య,
వయస్సు 56సం లు, హిందువు, ల్యాండ్ హెూల్డర్,
నివాసం డోర్ నెంబరు.5-18, మునగపాడు గ్రామం,
కొనకనమిట్ల మండలం, ప్రకాశం జిల్లా.

పై దావాలో మీరు 1వ ప్రతివాది అయిఉన్నారు. మీరు కావాలని నోటీసులు తీసుకోవడం లేదు. కనుక మీ వాయిదా తేది.19.09.2024 న ఉదయం గం.10-30 ని.లకు పై వారి కోర్టులో మీరు గాని, మీ తరపు లాయర్ గారి ద్వారా వాయిదాకు హాజరై ఆన్సర్ దాఖలు చేయవలెయును. లేనిచో మీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది: 19-09-2024
ప్రదేశం: పొదిలి
తేదీ: 11-09-2024

ఇట్లు
షేక్ సలీం భాషా,
అడ్వకేట్,
పొదిలి (గ్రామం) & (మండలం)
ప్రకాశం జిల్లా.
సెల్ :9966154786

శ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No: 374/2024
IN
O.S.No : 226/2022

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పొదిలి బ్రాంచ్
రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ ... వాది
V/s
షేక్ రహంతుల్లా ... ప్రతివాది
టు,
ప్రతివాది)
షేక్ రహంతుల్లా తండ్రి నాయబ్ రసూల్,
వయస్సు 37 సం.లు, ముస్లిం, అటెండర్-బీసీ హాస్టల్, నివాసం మసీదు తోట, పోలీస్ స్టేషన్ ఎదురు, పొదిలి గ్రామం, పొదిలి మండలం,
ప్రకాశం జిల్లా.

పై దావాలో మీరు ప్రతివాది అయి ఉన్నారు. మీరు కావాలని నోటీసులు తీసుకోవడం లేదు. కనుక మీ వాయిదా తేది.19.09.2024 న ఉదయం గం.10-30 ని.లకు పై వారి కోర్టులో మీరు గాని, మీ తరపు లాయర్ గారి ద్వారా వాయిదాకు హాజరై ఆన్సర్ దాఖలు చేయవలెయును. లేనిచో మీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది: 19.09.2024
ప్రదేశం: పొదిలి
తేదీ : 11-09-2024

ఇట్లు
షేక్ సలీం భాషా,
అడ్వకేట్,
పొదిలి (గ్రామం) & (మండలం)
ప్రకాశం జిల్లా.
సెల్ :9966154786

గిరిజనుల అభివృద్ధే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిఎం జన్‌మన్ పథకం లక్ష్యాన్ని, ముఖ్య ఉద్దేశ్యంపై గిరిజనులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌డిటి ప్రత్యేక అధికారి కె.నాగరాజు, ఐటిడి పిఒ సురేష్ కుమార్, డిటిడబ్ల్యూఒ జగన్నాథ రావు, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ వసుంధర, ఐసిడిఎస్ పీడీ మాధురి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్, లీడ్ జిల్లా మేనేజర్ రమేష్ బాబు, జిల్లా విద్యా శాఖాధికారి సుభద్ర, గ్రౌండ్ వాటర్ డీడీ విద్యా సాగర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దావా సమను
ఒంగోలు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS No : 1389/2022

కొమ్మాలపాటి లక్ష్మీ ప్రియాంక రిప్రజెంటెడ్ బై GPA ఏజెంటు కాసు వరలక్ష్మి ... వాది
వర్సెస్
పోలంరెడ్డి వెంకటరత్నం వగైరా .... ప్రతివాదులు
To
D3)పోలంరెడ్డి మాలకొండారెడ్డి,తండ్రి లక్ష్మిరెడ్డి,
డోర్ నెంబర్37-213-15/16, రిక్షాలబజారు,
విజయకృష్ణ అపార్ట్ మెంట్ ఎదురు, ఒంగోలు.

వాది మీ వగైరాలపై దావా షెడ్యూల్ ఆస్తికి అడ్డు ఆటంకములు కలుగచేయకుండా పర్మినెంట్ ఇంజక్షన్ ఉత్తర్వుల కొరకు దావా చేయగా మీ నోటీసు నిమిత్తం తేదీ 18-09-2024కి వాయిదా వేసినారు కనుక వాయిదా రోజున ఉదయం 10:30 కి మీరు స్వయంగా గాని లేదా అడ్వకేట్ గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలసినది లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి అనుమతితో //

ఇట్లు
M. అజయ్ బాబు,
G. రామమూర్తి,
Y. మౌనిక,
పిటిషనర్ల తరపున్యాయ వాదులు
ఒంగోలు

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No: 190/2023

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ బల్లికురవ బ్రాంచ్
రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ ...... వాది
Vs
మందా చిన్న పిచ్చయ్య వగైరా ..... ప్రతివాదులు
To
D6) మూరబోయిన అరుణ
W/o శివరామయ్య, పుట్టావారిపాలెం (గ్రామం)
సంతమాగులూరు (మండలం), (బాపట్ల జిల్లా)

పై దావాలో వాది బ్యాంక్ చనిపోయిన మందా వెంకాయమ్మ వగైరాల బాకీ రాబట్టుకొనుటకు మీపై దావా దాఖలు చేసి నీకు ఎన్ని మార్లు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా నీకు నోటీసుజారి నిమిత్తం వాయిదా 16-10-2024 తేదికి వేసియున్నారు. ఆరోజు ఉదయం 10.30 ని.లకు నీవు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని హాజరు పడి నీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల నీ పరోక్షమందు దావా తీర్మానించబడునని తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

అద్దంకి
తేది :10-09-2024

కరి రామకృష్ణారావు బి,ఎ.,ఎల్.ఎల్.బి.,
వాది తరపు అడ్వకేట్, అద్దంకి
సెల్ : 9849235720

మహారాజశ్రీ ఒంగోలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS No : 120/2022

మునవర్ల సుజాత .... వాది
వర్సెస్
షేక్ మహమ్మద్ అలీ అండ్ ఇతరులు ..ప్రతివాదులు
To
D5) షేక్ అషరఫ్ ఆలీ తండ్రి ఖాదర్ సాహెబ్,
D6) షేక్ సోనియా తండ్రి షేక్ అషరఫ్ అలీ,
D7) షేక్ రూఫియ తండ్రి షేక్ ఆషరఫ్అలీ,
D8) షేక్ సానియా తండ్రి షేక్ ఆషరఫ్అలీ
D9) షేక్ రఫీయా తండ్రి ఆషరఫ్అలీ,
D10) షేక్ అల్తాఫ్ అలీ తండ్రీ ఆషరఫ్అలీ,
పై ప్రతివాదులు **D5 To D10** ల నివాసం డోర్ నెంబర్ 1-80-B, గోపాల్ నగర్, నాలుగో లైన్ ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీకు నోటీసులు జారీ కానందున కోర్టు వారు పేపర్ పబ్లికేషన్ ఉత్తర్వు జారీ చేసినారు. కనుక మీరు తేదీ : 23-09-2024 న ఉదయం గం 10:30 నిమిషాలకు పై కోర్టులో మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలుపుకొన వలసినది లెని యెడల మీ పరోక్షమున తీర్మానించ బడునని తెలియపరచడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
సిహెచ్.నాగేంద్రము
ఎస్.విజయ కుమారి
పి.పద్మావతి
వాది తరపు న్యాయవాదులు,
ఒంగోలు, ప్రకాశం జిల్లా

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No: 373/2024
IN
O.S.No : 297/2019

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జువ్విగుంట,
రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్
జువ్విగుంట ... వాది
V/s
భోగసముద్రం తిరుపతమ్మ మరియు ఇతరులు ... ప్రతివాదులు
టు,
1వ ప్రతివాది) భోగసముద్రం తిరుపతమ్మ,
భర్త వెంకటేశ్వర్లు, 57 సం.లు, హిందూ,
వ్యవసాయం, నివాసం రేగలగడ్డ గ్రామం,
గుండ్లసముద్రం పోస్ట్, మర్రిపూడి మండలం.
2వ ప్రతివాది) అన్నెం గురవమ్మ, భర్త గురవయ్య,
వయసు 65 సం.లు, హిందూ, వ్యవసాయం,
రేగలగడ్డ గ్రామం, గుండ్ల సముద్రం పోస్ట్, మర్రిపూడి మండలం, ప్రకాశం జిల్లా.

పై దావాలో మీరు 1,2వ ప్రతివాదులు అయి ఉన్నారు.మీరు కావాలని నోటీసులు తీసుకోవడం లేదు. కనుక మీ వాయిదా తేది:19-09-2024న ఉదయం గం.10:30 ని.లకు పై వారి కోర్టులో మీరు గాని, మీ తరుపు లాయర్ గారి ద్వారా వాయిదాకు హాజరై ఆన్సర్ దాఖలు చేయవలెను. లేనిచో మీ పరోక్షము దావా తీర్మానించబడునని తెలియజేయడ మైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ప్రదేశం: పొదిలి
తేది : 11-09-2024

ఇట్లు
షేక్ సలీం బాషా,
అడ్వకేట్,పొదిలి (గ్రా), మండలం,
ప్రకాశం జిల్లా.
ఫోన్ : 9966154786

CPC ఆర్డర్ 39 రూల్ 1 నోటీసు
ఒంగోలు 3 వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA No : 739/2022
IN
OS No : 1389/2022

కొమ్మాలపాటి లక్ష్మీ ప్రియాంక రిప్రజెంటెడ్ బై GPA ఏజెంటు కాసు వరలక్ష్మి ... పిటిషనరు(వాది)
వర్సెస్
పోలంరెడ్డి వెంకటరత్నం వగైరా
....రెస్పాండెంట్స్ (ప్రతివాదులు)
To
R3)పోలంరెడ్డి మాలకొండారెడ్డి,తండ్రి లక్ష్మిరెడ్డి,
డోర్ నెంబర్ : 37-213-15/16, రిక్షాలబజారు,
విజయకృష్ణ అపార్ట్ మెంట్ ఎదురు, ఒంగోలు.

పిటిషనరు మీ వగైరాలపై దావా షెడ్యూలు ఆస్తికి ఎలాంటి అడ్డు ఆటంకములు కలుగచేయకుండా పర్మినెంట్ ఇంజక్షన్ ఉత్తర్వుల కొరకు దావా చేసి దావా తీర్మానం అయ్యేవరకు టెంపరరీ ఇంజక్షన్ ఉత్తర్వులు కోరుచూ యీ పిటిషన్ దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం తేదీ 18-09-2024కి వాయిదా వేసినారు కనుక వాయిదా రోజున ఉదయం 10:30 కి మీరు స్వయంగా గాని లేదా అడ్వకేట్ గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి అనుమతితో //

ఇట్లు
M. అజయ్ బాబు,
G. రామమూర్తి,
Y. మౌనిక,
పిటిషనర్ల తరపున్యాయ వాదులు
ఒంగోలు

వరద బాధితులకు అండగా ఎమ్మెల్యే కందుల

రూ.35 లక్షల విలువైన నిత్యాసరాల సరఫరా

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

విజయవాడ వరద బాధితులకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అండగా నిలుస్తున్నారు. విజయవాడ బుడమేరు మునక ప్రాంతాలలో ప్రజలకు అండగా నిలబడేందుకు దాదాపు 35 లక్షల రూపాయలతో నిత్యవసరం వస్తువులను సిద్ధం చేసి వరద బాధితులకు అందజేస్తున్నట్లుగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. ఇప్పటికే కందిపప్పు బియ్యం, చింతపండు, ఉల్లిపాయలు, ఉప్మా రవ్వ, ఉప్పు ప్యాకెట్లను సిద్ధం చేశామన్నారు. దాదాపు 4 వేల కుటుంబాలకు ఈ నిత్యావసర వస్తువులను అందజేస్తామని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. వరద బాధితులకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అండగా నిలిచారని అన్నారు. 75 సంవత్సరాల ఉన్న తన వయస్సు లెక్కచేయకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరద బాధితుల కోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు. యువతకు సీఎం నారా చంద్రబాబు నాయుడు ఎంతో ఆదర్శమని కందుల నారాయణరెడ్డి కొనియాడారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుతో స్వచ్ఛందంగా కార్యకర్తలు ప్రజలు ముందుకు వచ్చి వరద బాధితులకు అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి వెంట టిడిపి నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున్, దొడ్డ రవికుమార్, నాలి కొండయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల ప్యాకింగ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

మంత్రి సత్యకుమార్‌కు చెక్కు అందజేస్తున్న నాగేష్

వరద బాధితులకు రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి- రాచర్ల

రాచర్ల మండలం, అనుమలపల్లే గ్రామం వద్ద గల నాగేశ్వర్ ఆయుర్వేదిక్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆకుల నాగేష్ విజయవాడ వరద బాధితుల సహాయార్థం రూ.లక్ష విరాళం అందజేశారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌ను కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధికి లక్ష రూపాయల చెక్‌ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలను మంత్రి సత్యకుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శిరసనగండ్ల శ్రీనివాసులు, మంచాల బ్రహ్మేశ్వర ప్రసాద్, గుమ్మ రాముడు పాల్గొన్నారు.

12 మంది బైండోవర్

ప్రజాశక్తి - మద్దిపాడు

నిమజ్జన వేడుకలో వివాదం నెలకొనడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. మండల పరిధిలోని లింగంగుంటలో నిమజ్జనం వేడుకల్లో వివాదం చోటు చేసుకోగా వెంటనే స్పందించిన పోలీసులు అక్కడికి చేరుకొని 12 మందిని అదుపులోకి తీసుకున్నారు. అదేవిధంగా మల్లవరం గ్రామంలో ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారందరినీ బైండోవర్ చేశారు.

శానిటరీ న్యాప్‌కిన్స్ పంపిణీ

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మండలంలోని రాయవరం సమీపంలో గల ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలతో పాటు కస్తూర్బా గాంధీ స్కూల్ బాలికలకు జన క్రాంతి ట్రస్ట్, విజయవాడ వారి సహకారంతో మార్కాపురంలోని వాసవీ క్లబ్ మహిళా ప్రతినిధులు బుధవారం పంపిణీ చేశారు. సుమారు 600 మంది బాలికలకు వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ రీజనల్ చైర్మన్ పోలేపల్లి వెంకటలక్ష్మినారాయణ, రీజనల్ కార్యదర్శి సూరె కేశవరావు, అధ్యక్షులు సూరె శ్రీదేవి, శింగరి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడే విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-చీమకుర్తి

పి.నాయుడుపాలెం సబ్‌స్టేషన్ పరిధిలో పనులు జరుగుతున్నందున గురువారం ఉదయం 7 గంటల నుంచి 11 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ వి.శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని పి.నాయుడుపాలెం, మంచికలపాడు, బండ్లమూడి, పాటిమీదపాలెం, వై.గుడిపాడు, టి.గుడిపాడు గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

15 లోపు కెవైసి చేయించుకోవాలి

ప్రజాశక్తి-మార్కాపురం

ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన అన్ని రకాల పంటలను ఈ నెల 15వ తేదీలోగా కెవైసి చేయించుకోవాలని మార్కాపురం ఎడిఎ బాలాజీనాయక్ తెలిపారు. మార్కాపురం మండలంలోని నికరంపల్లి గ్రామంలో ఎడిఎ బాలాజీనాయక్ మంగళవారం క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించారు. రైతు సేవా కేంద్రం సిబ్బంది పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ప్రత్తి పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు, నికరంపల్లి వీఎఎ జక్కి గణేష్ సాగర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

పత్తి పంటను పరిశీలిస్తున్న ఎడిఎ బాలాజీ నాయక్

నిమజ్జనాలతో పాకల తీరంలో సందడి

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పాకల సముద్ర తీరంలో వినాయక నిమజ్జనాలతో సందడి నెలకొంది. బుధవారం భారీగా వినాయకులు తరలి వచ్చారు. గత ఐదు రోజులుగా గ్రామాల్లో పూజలు నిర్వహించి, బుధవారం సముద్రంలో నిమజ్జనం చేశారు. తీరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా శింగరాయకొండ సిఐ సిహెచ్ హజరత్తయ్య, ఎస్సై బి.మహేంద్ర, రామయపట్నం మెరైన్ ఎస్సై షేక్ షరీఫ్‌తో పాటు మెరైన్ పోలీసులు, శింగరాయకొండ పోలీసుల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. గణేష్ విగ్రహాలు లారీలో, ట్రాక్టర్లో, ఆటోలలో తరలిరావడంతో గ్రామాల్లో ఉన్న మహిళలూ కూడా విగ్రహాలతో సందడి చేసుకుంటూ సముద్రతీరానికి వచ్చి సముద్రంలో స్నానాలు చేస్తుండటంతో ఇక్కడ సందడి వాతావరణం నెలకొంది.

సముద్రంలో నిమజ్జనం చేస్తున్న దశ్యం

తర్లుపాడులో నిమజ్జనానికి తరులుతున్న గణనాథుడు

తర్లుపాడు: మండల కేంద్రమైన తర్లుపాడులో పలు మండపాలలో గణనాథులను ఏర్పాటుచేసి, అయిదు రోజులపాటు భక్తులు అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఐదవ రోజు సాయంత్రం స్థానిక బొడిచర్ల వద్ద గుండకమ్మ వాగులోనికి నిమజ్జనానికి తరలివెళ్లాయి. ఈ సందర్భంగా ఆయా యూత్‌ల ఆధ్వర్యంలో లడ్డూల వేలం పాటలు ఘనంగా నిర్వహించారు. ఐదు రోజులపాటు అన్ని మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజ్ కుమార్ నిమజ్జనాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఆసుపత్రిలో వేధిస్తున్న మందుల కొరత

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్

గిద్దలూరు పరిసర ప్రాంతాలైన ఎల్లుపల్లి, అంబవరం గ్రామ పంచాయతీ, గిద్దలూరు పరిధిలోని నల్లబండ, పాములపల్లి, పాములపల్లి ప్రజలు గిద్దలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం పొందుతారు. సీజనల్ వ్యాధులు ప్రబలడంతో నెల రోజులుగా రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఆసుపత్రికి ఓపీల సంఖ్య పెరుగుతోంది కానీ రోగులకు అవసరమైన మందులు మాత్రం అందుబాటులో లేవు. ప్రభుత్వం నుండి సరఫరా లేక ఆసుపత్రిలో మందుల కొరత ఏర్పడటంతో చిన్నపాటి అనారోగ్య సమస్యలకు కూడా మందులు అందని పరిస్థితి నెలకొంది. మందులు బయట కొనుగోలు చేసుకోవాలని వైద్య సిబ్బంది చెబుతుండటంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయలు ప్రభుత్వ ధనం ఖర్చు పెట్టి ఆసుపత్రి ఏర్పాటు చేశారు. కానీ ఆసుపత్రిలో తగిన వైద్య సిబ్బంది లేరని, రోగులకు కనీస వైద్యం మందులు అవసరాలు తీర్చలేని పరిస్థితిలో ఆసుపత్రి ఉందంటూ పలువురు విమర్శిస్తున్నారు.

వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహబూబ్ షరీఫ్‌ను మందుల కొరత విషయంపై వివరణ కోరగా ఆసుపత్రిలో ఓపీల సంఖ్య పెరుగుతోందని, అందుకు అనుగుణంగా మందులు పై అధికారులకు మందుల ఇండెంట్ పెట్టామని త్వరలో మందులు వస్తాయని డాక్టర్ తెలిపారు.

మందులు లేవని చెబుతున్న వైద్య సిబ్బంది

మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ సైదుబాబు

విద్యుద్ఘాతంతో కార్మికుడు మృతి

మరో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-మార్కాపురం

విద్యుత్ విద్యుద్ఘాతంతో ఓ కార్మికుడు మృతి చెందాడు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన మార్కాపురం పట్టణంలోని తర్లుపాడు రోడ్డులో నిర్మాణంలో నున్న ఆర్ఆర్ అంబరం అపార్ట్‌మెంట్ వద్ద బుధవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కొకనమిట్ల మండలంలోని గాజులపల్లికి చెందిన బండారు వెంకటేశ్వర్లు (22) మృతిచెందాడు.

మార్కాపురం పట్టణంలోని తర్లుపాడు రోడ్డులో ఆర్ఆర్ అంబరం పేరుతో వైసిపి నేత డాక్టర్ ఆదిమూలపు సతీష్ అపార్ట్‌మెంట్ నిర్మిస్తున్నారు. ఐదు అంతస్తులతో అపార్టుమెంట్ నిర్మాణం జరుగుతోంది. నాలుగు అంతస్తులు వరకూ స్లాబు పూర్తి చేశారు. ఐదో అంతస్తు స్లాబు నిర్మాణం కోసం సెంట్రింగ్ పనులు జరుగుతున్నాయి. మృతుడు వెంకటేశ్వర్లు, మరో ఇద్దరు కార్మికులు ఇనుప రాడ్లను పైకి లేపుతున్న సమయంలో సమీపంలోని విద్యుత్ లైన్ తగిలింది. దీంతో బండారు వెంకటేశ్వర్లు భవనం పై నుండి క్రింద పడి మృతి చెందాడు. ఇద్దరు కార్మికులకు గాయలయ్యాయి. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పట్టణ సైదుబాబు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

బంధువుల ఆందోళన

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని మృతుడి బంధువులు మార్కాపురం పట్టణ పరిధిలోని పారిశ్రామిక వాడవద్ద ఆందోళనకు దిగారు. బండారు వెంకటేశ్వర్లు కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.

గాయాలతో పడి ఉన్న ఉదయ్ కిరణ్

రైలు నుంచి జారిపడి విద్యార్థి మృతి

ప్రజాశక్తి-కురిచేడు

రైలు ప్రమాదంలో ఒక విద్యార్థి మృతి చెందిన సంఘటన బుధవారం ఉదయం జరిగింది. నంద్యాల జిల్లా దొర్నిపాడు మండలం గోగులదిన్నె గ్రామానికి చెందిన పెద్దబోయిన ఉషాకాంత్ కుమారుడు ఉదయ్ కిరణ్ (18) గుంటూరులోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. కళాశాలకు వెళ్లేందుకు బుధవారం రైలులో గుంటూరుకు ప్రయాణం చేస్తున్నాడు. కురిచేడు దాటిన తరువాత వెంగాయపాలెం గ్రామం వద్ద ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు. ఉదయాన్నే రైలు పట్టాల పక్కన గాయాలతో విద్యార్థి పడి ఉండటం గమనించిన రైతులు వెంటనే ట్రాక్టర్‌లో కురిచేడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్ఐ సుబ్బారావు తెలిపారు.

ఇసుక టిప్పర్లు పట్టివేత

ప్రజాశక్తి - మద్దిపాడు

నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు టిప్పర్లను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై శివరామయ్య తెలిపారు. తాళ్లూరు నుండి ఒంగోలుకు వెళుతున్న ఇసుక టిప్పర్లను మద్దిపాడు పరిధిలో అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. తదుపరి చర్యలకు మైనింగ్ అధికారులకు సిఫార్సు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

వరద ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటన

కొల్లూరులో కేంద్ర బృంధం వాణిజ్య పంటల పరిశీలన

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని వరద ముంపుకు గురైన పెసర్లంక, చింతలంక, పెదలంక, ఈపూరు లంక గ్రామాల్లో దెబ్బతిన్న పంట పొలాలు, ఇళ్లను కేంద్ర బృందం బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకట మురళి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి మండలంలో వరద ముంపుకు గురైన గ్రామాల్లో పంట పొలాలు, ఇళ్ళు, జంతు సంపత, పంచాయతీ, ఆర్ అండ్ బి రోడ్లు, విద్యుత్ సరఫరాకు జరిగిన నష్టాన్ని పరిశీలించినట్లు తెలిపారు. నష్టం అంచనాల వివరాలను కేంద్రానికి నివేదిక ఇవ్వడానికి కేంద్ర బృందం వచ్చిందని తెలిపారు. వీళ్ల పంపిన నివేదిక ప్రకారం కేంద్ర ప్రభుత్వం సహాయక నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. కేంద్ర బృందంలో రూరల్ డెవలప్మెంట్, అగ్రికల్చర్, అర్బన్ డెవలప్‌మెంట్, ఫైనాన్స్ శాఖల అధికారులు ఉన్నారు.

చెరుకుపల్లి : వర్షాలు, వరదల వలన నష్టపోయిన పంట వివరాలు నమోదు చేసుకునేందుకు కేంద్ర పరిశీలన బృంభం మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం పర్యటించారు. కేంద్రం నుంచి వచ్చిన బృందాల్లో బి టీం సభ్యులు కొల్లూరు, వేమూరు, భట్టిప్రోలు, రేపల్లె, చెరుకుపల్లి మండలాల్లో పర్యటించారు. మండలంలోని కనగాల గ్రామ బైపాస్ రోడ్డు పక్కన పొలాలను పరిశీలించారు. కేంద్ర బృందం సభ్యులకు కలెక్టర్ వెంకట మురళి, వ్యవసాయ అధికారులు నష్టం వివరాలు తెలిపారు. నష్టాన్ని మ్యాప్ ద్వారా వివరించారు. స్థానిక రైతులు నష్ట వివరాలను విన్నవించారు. తమను ఆదుకోవాలని కేంద్ర అధికారులను కోరారు. కార్యక్రమంలో రేపల్లె ఆర్డీఓ హేల షారోన్, వ్యవసాయ అధికారి వై రామకృష్ణ, తహశీల్దారు సిహెచ్ పద్మావతి, ఎఒ టి బాలాజీ గంగాధర్ పాల్గొన్నారు.

కనగాలలో పంట నష్టం తెలుసుకుంటున్న కేంద్ర బృందం

వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ

రేపల్లెలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న అమ్ముకేర్ ట్రస్ట్ ప్రతినిధులు

ప్రజాశక్తి - రేపల్లె

పెనుమూడి, పల్లెపాలెంలో ప్రజా సంఘాలు నిర్వహణలో అమ్ముకేర్ చారిటాబుల్ ట్రస్ట్ సహకారంతో దుప్పట్లు పంపిణీ చేశారు. వరద బాధితులకు దుప్పట్లు పంపిణీలో స్థానిక ప్రజా ప్రతినిధులు అనగాని శివప్రసాద్, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్, అమ్ము కేర్ ట్రస్ట్ సభ్యులు దుర్గారావు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కృష్ణానది తీరప్రాంతంలో వరదల వల్ల ప్రజలు సర్వం కోల్పోవడంతో అనేక మంది స్పందిస్తూ సహాయం చేస్తున్నారు. అమ్ముకేర్ చారిటబుల్ ట్రస్ట్ నుండి దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. 150 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె ఝాన్సీ, రేపల్లె ప్రాజెక్ట్ అంగన్‌వాడీ వర్కర్లు సిహెచ్ ఆది లక్ష్మి, వెంకటలక్ష్మి, డివైఎఫ్ఐ యువజన సంఘం నాయకులు కె లక్ష్మణరావు, కె గోపి, ముఠావర్కర్స్ యూనియన్ నాయకులు ఎన్ రామారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జె ధర్మరాజు, అమ్ముకేర్ ట్రస్ట్ నుండి ఆర్ భార్గవి, సిహెచ్ మణికంఠ, పంతానీ మురళి, ఉప్పాల శ్రీనివాసరావు, ధనుంజయ్ పాల్గొన్నారు.

పర్చూరు : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రేపల్లె ప్రాంతంలోని బొబ్బర్లంక, మైనేనివారిపాలెం, పెనుమూడి, పల్లెపాలెం గ్రామాల్లో బాధితులకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు, టవల్స్‌తో కూడిన 100 కిట్లను బుధవారం అందించారు. రూ.లక్ష విలువైన 1కిట్లను పేదలకు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని రోటరీ అధ్యక్షులు తోకల కృష్ణమోహన్ అన్నారు. రోటరీ తరపున రూ.50లక్షల విలువైన 5వేల కిట్లను వితరణగా అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాగబైరు శ్రీనివాసరావు, పాబోలు ఉదయభాస్కర్, కోటా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రేపల్లె : భారీ వర్షాలకు చిన్నాభిన్నమైన కుటుంబాలకు రోటరీ అండగా నిలిచింది. పెనుమూడి నదీ పరివాహక ప్రాంతంలో ప్రజలు సర్వం కోల్పోయారు. బాధితులకు చేయూతని ఇచ్చేందుకు రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ అసోసియేషన్ ముందుకు రావడం పట్ల హర్షించారు. రూ.4లక్షల విలువైన నిత్యవసర సరుకులను పెనుమూడి వరద ముంపు బాధితులకు అందించారు. మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ బాధితులకు రోటరీ కిట్లను అందజేశారు. రోటరీ జిల్లా మాజీ గవర్నర్ రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడు ఇబ్బందులు ఎదురైనా రోటరీ తన వంతు సహకారం అందిస్తుందన్నారు. వరదలతో తీవ్రంగా నష్టపోయిన బాధితులకు తిరిగి సాధారణ స్థితికి చేర్చేందుకు తమ వంతు సహకారం అందిస్తున్నామని తెలిపారు. రోటరీ క్లబ్ జిల్లా మాజీ అసిస్టెంట్ గవర్నర్ ఎంఎం సక్సేనా మాట్లాడుతూ రేపల్లె తీర ప్రాంత ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో రాజశేఖరరెడ్డి, డాక్టర్ విష్ణు పిడుగురాళ్ల, శ్రీనివాసబాబు, పరుచూరి గోపాలకృష్ణ, ధనుంజయ్ పాల్గొన్నారు.

రోటరీ కిట్లు పంపిణీ చేస్తున్న అనగాని శివప్రసాద్

రేపల్లెలో కిట్లు పంపిణీ చేస్తున్న పర్చూరు రోటరీ ప్రతినిధులు

ఎమ్మెల్యే కొండయ్యపై అసత్య ఆరోపణలు తగవు

ప్రజాశక్తి - చీరాల

నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్న ఎంఎల్ఎ కొండయ్యపై కొందరు ఉద్దేశపూర్వకంగా అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలుగుదేశం నాయకులు అన్నారు. ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మండలంలోని వాడరేవు పంచాయతీ అభివృద్ధిలో భాగంగా మూతపడిన చెక్ పోస్టును పున ప్రారంభించి పంచాయతీకి అనుసంధానం చేస్తే ఆ విషయాన్ని కూడా దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అసలు పంచాయతీ వ్యవస్థను గత ప్రభుత్వమే దుర్వినియోగం చేసిందని అన్నారు. ఉద్యోగుల బదిలీల విషయంలో ఎంఎల్ఎ డబ్బులు తీసుకుంటున్నారని అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. తీసుకున్నట్లు ఆధారాలు ఉంటే నిరూపించాలని అన్నారు. అంతేకానీ దుష్ప్రచారం చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. అసత్య ప్రచారాలకు తెరతీస్తున్న సంస్థలపై త్వరలోనే పరువు నష్టం కేసు వేస్తామని అన్నారు. గత ప్రభుత్వంలో వైసీపీ నాయకుల అనుచరులు ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ మీద అక్రమంగా జరిపిన ఇసుక తవ్వకాలను అడ్డగించిన ఘనత తెలుగుదేశందేనని అన్నారు. ఇసుక దందాలు, తప్పులు చేస్తూ నిందలు తమ నాయకునిపై వేయటం హాస్య స్పదంగా ఉందని అన్నారు. తమ నాయకుడు తప్పులు చేయడని, చేయనీయడని అన్నారు. ఇప్పటికైనా అసత్య ఆరోపణలు మానుకోవాలని అన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు కౌతరపు జనార్ధన్, గంజి పురుషోత్తం, మాజీ జెడ్‌పిటిసి గుద్దంటి చంద్రమౌళి, టిడిపి పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, డేటా నాగేశ్వరరావు, జంగిలి రాముడు, బందు గురవయ్య, పిక్కి నారాయణ, ఉల్లిపాయల సుబ్బయ్య, సత్యానందం, జనసేన నాయకులు గూడూర్ శివరాం ప్రసాద్, తెలుగుదేశం, బిజెపి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

పట్టాభిరామయ్యను సన్మానిస్తున్న ఎస్సీ సెల్ నాయకులు

ఎస్ఐ పట్టాభిరామయ్యకు సన్మానం

ప్రజాశక్తి - సంతమాగులూరు

ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎం పట్టాభి రామయ్యను స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్సీ, బీసీ సెల్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు శాలువా కప్పి బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సీ, బీసీ, మైనార్టీలు ఇచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు ధూపాటి ఏసోబు, చిరుగూరి గాబ్రియేలు, లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ ఎన్ వేమయ్య, బీసీ సెల్ నాయకులు మాదాల సుబ్బారావు పాల్గొన్నారు. శాంతి భద్రతల నిర్వహణలో గ్రామాల్లో ప్రజలు, నాయకులు సహకరించాలని కోరారు.

శానిటేషన్ కిట్లు అందజేస్తున్న శివప్రసాద్, మణిలాల్

శానిటేషన్ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - రేపల్లె

పెనుమూడి వరద బాధితులకు డాక్టర్ క్రాప రాహుల్ కుమార్ సహకారంతో సబ్బులు, పేస్టు, సర్ఫ్, పౌడర్, బ్రష్, బ్లీచింగ్ కిట్లను రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ వరదల సందర్భంలో ప్రజలు అనారోగ్యంకు గురికాకుండా ప్రజలు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. ఆరోగ్యం కాపాడుకోవడం కోసం అవసరమైన సామాగ్రిని డాక్టర్ క్రాప రాహుల్ కుమార్ అందించడం అభినందనియమని అన్నారు. వరద ప్రభావిత గ్రామాల్లో పూర్వస్థితికి అందరూ సహకరించాలని కోరారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో యల్లంవారిపాలెం గ్రామస్తులు, తెలుగుదేశం నేతలు పాల్గొన్నారు.

అంతర్ జిల్లా పోటీలకు ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

అంతర్ జిల్లా పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - చీరాల

శ్రీకాకుళం జిల్లాలో సెప్టెంబర్ 14న జరిగే అంతర్ జిల్లా సబ్ జూనియర్స్ టెన్ని కాయిట్ పోటీలకు జిల్లా నుండి నలుగురు బాలికలు ఎంపికయ్యారు. పట్టణంలోని పెరీర ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు బుధవారం జరిగిన పోటీల్లో టెన్నికయిట్ క్రీడాకారులు కె సూక్షిణి, ఎన్ అలేఖ్య, వెంకటసాత్విక, స్పందన, అక్షర ఎంపికైనట్లు టెన్ని కాయిట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడివలస దేవరాజు, జిల్లా కార్యదర్శి అనపర్తి అలేఖ్య తెలిపారు. విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. క్రీడలు శారీరక, మానసిక దృఢత్వంతోపాటు టీవమ్ స్పిరిట్ అలవడుతుందని అన్నారు. కార్యక్రమంలో పెరీర స్కూల్ ప్రిన్సిపాల్ సుప్రసన్న, వైస్ ప్రిన్సిపాల్ జయలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

దూలిపల్లి రత్తమ్మ మృతి

ప్రజాశక్తి -యద్దనపూడి

దూలిపల్లి రత్తమ్మ (95)

మండలంలోని జాగార్లమూడి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు దూలిపల్లి వెంకట స్వామి తల్లి రత్తమ్మ (95) బుధవారం మృతి చెందారు. ఆమె మృతికి శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

12న నూతన బస్సుల ప్రారంభం

ప్రజాశక్తి - అద్దంకి

అద్దంకి, పరిసర గ్రామ ప్రయాణికుల సౌకర్యార్థం స్థానిక ఆర్టీసీ డిపో నుండి హైదరాబాదుకు పాత సూపర్ లగ్జరీ బస్సుల స్థానంలో కొత్త సూపర్ లగ్జరీ బస్సులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభిస్తారని డిపో మేనేజర్ బెల్లం రామ మోహనరావు తెలిపారు. ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది అధిక హాజరు కావాలని కోరారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజాశక్తి 5
గురువారం 12 సెప్టెంబర్ 2024

అవినీతి సొమ్ము రికవరీ ఎప్పుడో?

ప్రజాశక్తి -నాగులుప్పలపాడు

పెద్ద మేజరు పంచాయతీ అయిన ఉప్పుగుండూరుకు రాష్ట్రస్థాయిలోనే మంచి గుర్తింపు ఉంది. పంచాయతీ వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి 2015 వరకూ పన్నుల రూపంలో వచ్చిన నిధులతో పంచాయతీ బాగా అభివృద్ధి చెందింది. ఫలితంగా నాలుగుసార్లు ఉత్తమ పంచాయతీ అవార్డు దక్కింది. దీంతో రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు వచ్చింది. ఈ క్రమంలో ప్రత్యేక అధికారుల పాలనలో అవినీతికి తెరలేపారు. పంచాయతీలో చోటు చేసుకున్న అవినీతి గురించి అప్పట్లో ప్రజాశక్తిలో వరస కథనాలు ప్రచురితమై య్యాయి. దీంతో ఉన్నతాధికారులు స్పందించి అప్పటి ఇఒఆర్ సుబ్బారావును అవినీతిపై విచారణ చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో పంచాయతీ అధికారులు కొన్ని రికార్డులు మాయం చేశారు.అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం సుమారు రూ. 25 లక్షల అవినీతి జరిగినట్లుగా నిర్ధారించి ఇఒఆర్‌డి ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు. దీంతో అప్పటి పంచాయతీ కార్యదర్శి ,జూనియర్ అసిస్టెంట్ సస్పెండ్ చేశారు. రూ. 25 లక్షలు రికవరీ చేసి పంచాయతీకి చేశారు.

ఉప్పుగుండూరు గ్రామ సచివాలయం

అనంతరం పాలక వర్గం వచ్చిన తరువాత పంచాయతీలో అవినీతి జరిగినట్లు స్వయాన సర్పంచి జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. దీంతో అవినీతిపై విచారణ చేపట్టాలని డిఎల్‌పిఒ పద్మావతికి ఆదేశాలు జారీ చేశారు. డిఎల్‌పిఒ రెండు సార్లు విచారణ చేపట్టారు. రూ. 42.70 లక్షల మేర అవినీతి జరిగినట్లు నిగ్గుతేల్చి ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు. అయినప్పటికీ ఇంత వరకూ బాధితులపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు, వార్డు మెంబర్లు పదేపదే కలెక్టరుకు స్పందనలో ఫిర్యాదు చేశారు. ఎట్టకేలకు ఇటీవల అవినీతికి పాల్పడిన అప్పటి జూనియర్ అసిస్టెంట్, ఇన్‌ఛార్జి కార్యదర్శి శ్రీరాంమ్మూర్తిని సస్పెండ్ చేశారు. వారి వద్ద నుంచి నుంచి నగదు రికవరీ చేయలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రూ. 42.70 లక్షల అవినీతి సొమ్మును రికవరీ చేసి పంచాయతీ అభివద్ధికి కృషి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సామాజిక అణచివేతకు...

ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి 'కంకణాల'

ప్రజాశక్తి-మార్కాపురం

సామాజిక అణచివేతకు... ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు కోరారు. కెవిపిఎస్ జిల్లా శిక్షణా తరగతులు మార్కాపురంలోని ఎన్‌జిఒ హెూంలో బుధవారంతో ముగిశాయి. శిక్షణ తరగతుల్లో కంకణాల ఆంనేయులు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని మాట్లాడారు. వేల సంవత్సరాలుగా దళితులు, సామాజిక అణచివేతకు, ఆర్థిక దోపిడీకి గురవుతున్నారన్నారు. దానికి వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో కెవిపిఎస్ నాయకత్వం ఉద్యమాలు నిర్వహించాలన్నారు. కెవిపిఎస్ జిల్లా శిక్షణ తరగతులు రెండో రోజు ఉదయం పూట 'కులం పుట్టుక-పరిణామం-కుల సమస్యకు శాస్త్రీయ పరిష్కారం అనే అంశాలపై కంకణాల ఆంజనేయులు బోధించారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురామ్ కెవిపిఎస్ సంఘ విశిష్టత-నిర్మాణంపై మాట్లాడారు. గ్రామ గ్రామాన కెవిపియస్ సంఘాన్ని నిర్మించడంతో పాటు దళితుల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కషి చేయాలని కోరారు. దళితుల సమస్యల పరిష్కారం పట్ల శ్రద్ధలేని పాలకవర్గాలు ప్రజా సమస్యలపై దష్టి పెట్టాలంటే అనగారిన సామాజిక తరగతుల్లో ప్రశ్నించే చైతన్యాన్ని పెంచాలన్నారు.

మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

దేశ వ్యాప్తంగా దళితులపై దాడులు, దౌర్జన్యాలు నిత్యకత్యంగా జరుగుతూనే ఉన్నాయన్నారు. పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులు సైతం ఒకొక్కటిగా ధ్వంసం కాబడుతున్నాయన్నారు. సబ్‌ప్లాన్ చట్టం ఉన్నా నిధులేమవుతున్నాయో తెలియదన్నారు. బతుకు భద్రత కల్పించే అట్రాసిటీ చట్టం ప్రకారం అరెస్ట్ చేసినా స్టేషన్ బెయిల్ ఇస్తున్నారన్నారు. దళిత వత్తులు నేటికీ అంటరానితనాన్ని బరిస్తూనే ఉన్నాయన్నారు. వీటన్నిటికీ పరిష్కారం మరింతగా ఐక్యత, చైతన్యం, పోరాటమే మార్గమన్నారు. అందు కోసం పల్లె పల్లెనా కెవిపియస్ సంఘం ఏర్పడాలన్నారు. సంఘం లక్ష్యాలు, ఆశయాల సాధన కోసం ప్రతి సభ్యుడు కషి చేయాలని కోరారు. జిల్లా శిక్షణ తరగతుల్లో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు జవ్వాజి రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు బక్క జేసురత్నం, జిల్లా కమిటీ సభ్యులు కత్తి యోబు, కె.నరేష్, విక్టర్, వివిధ మండలాల నుండి హాజరైన ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక ఆధునీకరణకు చర్యలు తీసుకోవాలి

కమిషనర్‌కు 19వ డివిజన్ కార్పొరేటర్ వినతి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

స్థానిక 31వ డివిజన్ విశ్వాసనగర్‌లో ఉన్న హిందూ శ్మశాన వాటికలో ఆధునీకరణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని 19వ డివిజన్ కార్పొరేటర్ ఈదర వెంకట సురేష్‌బాబు నగరపాలక సంస్థ కమిషనర్ కె. వెంకటేశ్వరరావుకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ నగరంలోని 19వ డివిజన్, 30, 31వ డివిజన్లలో ఎవరైనా చనిపోతే వారి దహన సంస్కారాలు విశ్వాసనగర్‌లోని హిందూ శ్మశాన వాటికలో నిర్వహిస్తారని తెలిపారు. 2023 సంవత్సరం అక్టోబర్, నవంబర్ నెలల్లో శ్మశాన వాటికకు మరమ్మతులు చేసేందుకు కార్పొరేషన్ నుంచి రూ.19 లక్షలు నిధులు కేటాయించి, టెండర్లు పిలిచినట్లు తెలిపారు. కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి లోపల ముళ్ల చెట్లను తొలగించారని వివరించారు. ఆ తరువాత ఇప్పటి వరకూ కాంట్రాక్టర్ అక్కడ ఎలాంటి పనులూ చేపట్టలేదని తెలిపారు. 19,30,31 డివిజన్‌ల పరిధిలో ఎవరైనా మరణిస్తే శ్మశాన వాటికలో కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికారులు జోక్యం చేసుకొని కాంట్రాక్టర్ చేత పనులు చేయించాలని కోరారు. కాంట్రాక్టర్ పనులు చేయని పక్షంలో చట్ట ప్రకారం అతనిపై చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశాడు.

వరద బాధితులను ఆదుకోవాలి

కేంద్ర బృందానికి సిపిఎం నేతల వినతి

ప్రజాశక్తి- భట్టిప్రోలు

వరద బాధితులను వెంటే ఆదుకోవాలని సిపిఎం బాపట్ల జిల్లా కమిటీ కోరింది. వరదల కారణంగా లంక గ్రామాల్లో చోటు చేసుకున్న నష్టాని అంచనా వేసేందుకు వచ్చిన కేంద్ర బందానికి సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య ఆధ్వర్యంలో అందజేసిన వినతిపత్రంలో పలు రకాల డిమాండ్ల, ప్రతిపాదనను వివరించారు.కష్ణానదికి ఎన్నడూ లేని విధంగా వచ్చిన వరదతో లంక గ్రామాల్లో పెద్ద ఎత్తున గహాలు నీట మునిగాయని, వేలాది ఎకరాలలో వాణిజ్య పంటలు దెబ్బతిని కోట్లాది రూపాయలు నష్టం వాట్లినట్లు పేర్కొన్నారు. వరదలు వచ్చినా వానలు వచ్చిన లంక గ్రామాల్లో సాగు చేస్తున్న వాణిజ్య పంటలు మునిగిపోయి రైతులు నష్టపోతున్నారని తెలిపారు. శాశ్వత పరిష్కారంగా లంక గ్రామాల్లో పోతారులంక నుంచి భట్టిప్రోలు మండలం పెసర్లంక వరకు డ్రైనేజీని ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు.రైతులు, కౌలు రైతులు తీసుకున్న రుణాలు రద్దు చేయాలన్నారు. డ్వాక్రా రుణాలు రద్దు పరచి తిరిగి రుణాలు అందించాలని వినతిపత్రంలో డిమాండ్ చేశారు. వరద నీటిలో మునిగిన ప్రతి ఇంటికి రూ. 25వేల రూపాయలు నష్టపరిహారం, పడిపోయిన ఇళ్లకు పక్కా గహాలు నిర్మించాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం బాపట్ల జిల్లా కమిటీ సభ్యుడు టి. కష్ణమోహన్, నాయకులు డిఎల్‌కె. ప్రసాద్, వేములపల్లి వెంకటరామయ్య, ఎం. సత్యనారాయణ, బి,సుబ్బారావు, పి.మనోజ్, డి.నాగమల్లేశ్వరరావు ఉన్నారు.

కేంద్ర బృందానికి వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నేతలు

స్థానికులతో మాట్లాడుతున్న చంద్ర వరలక్ష్మి

స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి

పెద్దిశెట్టి చంద్ర వరలక్ష్మి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

29వ డివిజన్‌లో స్థానికంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పెద్దిశెట్టి చంద్ర వరలక్ష్మి తెలిపారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు ఆదేశాలు మేరకు 29వ డివిజన్‌లో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా 3వ రోజు డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర వరలక్ష్మి ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది రాజా పానగల్ రోడ్డు 12, 13 లైన్లలో మంగళవారం పర్యటించారు. స్థానిక సమస్యలను గుర్తించి సచివాలయ సిబ్బందితో నోట్ చేయించారు. ఈ సందర్భంగా పెద్దిశెట్టి చంద్ర వరలక్ష్మి మాట్లాడుతూ స్థానిక సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని డివిజన్ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు మౌలిక సదుపాయాల కల్పన కార్యదర్శి చుండూరి సరోజినీ దేవి, వల్లెపు నాగలక్ష్మి, వార్డు పట్టణ ప్రణాళిక, నియంత్రణ కార్యదర్శి లక్ష్మీ శరణ్య, పావని. వార్డు పారిశుధ్యం, పర్యావరణ కార్యదర్శి చుండి కష్ణ కుమార్, లక్ష్మి ప్రసన్న, డివిజన్ నాయకుడు సయ్యద్ రబ్బాని పాల్గొన్నారు.

బిల్లులు కాక పనులు ఆగాయి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి దినపత్రికలో ఈనెల 9వ తేదీన 'ఆ రహ దారిపై ప్రయాణం ప్రమా దమే' అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది. దీనికి స్పందించిన పంచాయితీ రాజ్ ఇంచార్జి ఎస్ఈ బ్రహ్మాయ్య మాట్లాడుతూ గంగవరం- పుల్లలచెరువు, రంగన్న పాలెం-కుందంపల్లి, మానేపల్లి-అయ్యగానిపల్లి, ముటుకుల-రెంటపల్లి, చాపలమడుగు-సి కొత్తపల్లి రోడ్లకు నిధులు ఏపిఆర్ఆర్‌పి కింద మంజూరైనట్లు తెలిపారు. దానికి సంబంధించి జిఎస్‌బి చేసి గుత్తేదారుడు పనిని నిలిపివేసినట్లు తెలిపారు. గుత్తేదారుడికి బిల్లులు కాకపోవడంతో పనులు ఆగాయని, బిల్లులు పేమెంట్ పూర్తి కాగానే పనులు చేస్తామని తెలిపారు.

అన్నదానం చేస్తున్న దృశ్యం

వైద్యశాలలో అన్నదానం

ప్రజాశక్తి -గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండలము కృష్ణం శెట్టి పల్లె గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు ప్రధాన మంత్రి మాతా సంరక్షణ యోజన కార్యక్రమము సందర్భముగా దాత వై వి సుబ్బమ్మ ఎర్పాటు చేసిన పౌష్టికాహారం తో కూడిన మధ్యాహ్న భోజనం ను పీహెచ్సి డాక్టర్లు మానస ,శ్రీధర్ రెడ్డి లు గర్భిణీ స్త్రీలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఎస్కే ముంతాజ్, హెచెస్ మల్లికార్జున రెడ్డి,ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో తల్లి, బిడ్డకు ఆరోగ్యం

రామకూరులో పౌష్టికాహార మాసోత్సవం

రేపల్లె సదస్సులో మాట్లాడుతున్న సూపర్వైజర్ రజిని

ప్రజాశక్తి - పంగులూరు

గర్భిణీలు, బాలింతలు పుష్టికరమైన ఆహారం తీసుకోవాలని, ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాలని ఐసిడిఎస్ కొరిశపాడు ప్రాజెక్టు సిడిపిఒ కృష్ణకుమారి కోరారు. మండలంలోని రామకూరు అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార ఉత్సవాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అప్పుడే దేశం ఆరోగ్యవంతంగా ఉన్నట్లని అన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే తల్లులు ఆరోగ్యంగా ఉండాలని చెప్పారు. అందుకోసం పుష్టికర్తమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. ఐసిడిఎస్ ద్వారా గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, కిషోర్ బాలికలకు పుష్టికరమైన, బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మహిళలు, పిల్లల ఆరోగ్యం కోసం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నట్లు చెప్పారు. ముప్పవరం సెక్టార్ సూపర్వైజర్ పద్మజ మాట్లాడుతూ కూరగాయలు, ఆకుకూరలతో మంచి ఆరోగ్యం వస్తుందని అన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు కూరగాయలు, ఆకు కూరలను ఆహారంలో ఉండేటట్లు చూసుకోవాలని కోరారు. తులసి, అనురాధ, అరుణ, శ్రీలక్ష్మి, సుజాత పాల్గొన్నారు.

రేపల్లె : అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇస్తున్న గర్భిణులు, బాలింతలు, చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యానికి పోషక విలువలతో కూడిన బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని ఐసిడిఎస్ పేటేరు సెక్టార్ సూపర్వైజర్ రజిని కోరారు. పౌష్టికాహార మాస ఉత్సవాల్లో భాగంగా సెక్టార్ నందు పౌష్టికాహారంపై బుధవారం అవగాహన కల్పించారు. సదస్సులో సిడిపిఒ మాణిక్యం మాట్లాడుతూ అంగన్‌వాడీ లబ్ధిదారులకు ప్రభుత్వం ఇస్తున్న బాల సంజీవని కిట్లలోని బెల్లం, రాగిపిండి, అటుకులు, ఖర్జూరం, వేరుశనగ చెక్కిలతోపాటు గుడ్లు ఉంటున్నాయని అన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పిల్లల బరువు తగ్గకుండా చూసుకోవాలన్నారు. ప్రస్తుత వర్షాల సీజన్‌లో వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు వాణి, అరుణ కుమారి, హైమావతి, మోహిని కుమారి, రేపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ శివజ్యోతి, ఇన్చార్జి సిడిపిఒ మాణిక్యం పాల్గొన్నారు.

కారంచేడు : గర్భిణులు, బాలింతలు పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్లు హిమబిందు, సుమలత సూచించారు. కారంచేడులోని 10వ నెంబర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార మహోత్సవాలు బుధవారం నిర్వహించారు. పోషకాహార పదార్థాల విలువలపై అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకుంటే బిడ్డ ఎదుగుదల బాగుంటుందని అన్నారు. పాలు, గుడ్డు, ఆకు కూరలు, పప్పు దినుసులు వంటి ఆహార పదార్థాలను తీసుకుంటే తల్లి, బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేసే పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాల్లో ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి డివి లలిత కుమారి సూచించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరంలో పౌష్టికాహార మాసోత్సవాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 1నుండి 30వరకు పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహిస్తున్నారని అన్నారు. కేంద్రాల ద్వారా ఆరు నుంచి మూడేళ్లు, మూడు నుండి ఆరేళ్ల చిన్నారులు, గర్భిణీలు, కిశోర బాలికలకు అధిక పోషక విలువలు కలిగిన పదార్థాలను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఆకు కూరలు, గుడ్లు, పాలు, మాంసం వంటి పోషక పదార్థాలను వినియోగించుకుని రక్తహీనత నుండి బయటపడాలని సూచించారు. తొలుత అంగన్‌వాడీలు తయారు చేసిన వివిధ రకాల పదార్థాలను పరిశీలించారు. కార్యక్రమంలో జడ్పిటిసి తిరుగుదుల ఉదయభాస్కరి, సెక్టార్ సూపర్వైజర్ జె రమణ, నాయకులు బాలాజీ, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

చీరాల : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారంతో మంచి ఆరోగ్యం లభిస్తుందని సిడిపిఒ ఉమా అన్నారు. పౌష్టిక ఆహార మాసోత్సవాల్లో భాగంగా అంగన్‌వాడి కేంద్రాల్లో ఆమె పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈపూరపాలెం హరిజనవాడ అంగన్‌వాడీ కేంద్రం నందు ఫినిష్ సొసైటీ ఆరోగ్య శాఖతో కలిసి పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ శ్రీదేవి రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన ఆహారం గురుంచి వివరించారు. కార్యక్రమంలో ఎసిడిపిఒ ఎం సుచిత్ర, సూపర్వైజర్లు కుముద్వతి, ప్రసన్న, నిరంజన్, అంగన్‌వాడీ కార్యకర్తలు గంగాభవాని, మహిళా పోలీసు రాగలక్ష్మి, ఎఎన్ఎం పి బ్యూలా, గాయత్రి, పర్వీన్ పాల్గొన్నారు.

వాగులో పాడె మోసుకెళుతున్న గ్రామస్తులు (ఫైల్)

దారిలేక గ్రామస్తుల అవస్థలు

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని పాత మాగులూరు గ్రామానికి సంబంధించి హిందూ స్మశాన వాటికలో మరణించిన వారికి అంత్యక్రియలు నిర్వహించాలంటే గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలోని బొద్దుల వాగు దాటాల్సిందేనని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బొద్దుల వాగు ఎప్పుడు నాలుగు అడుగుల లోతు ప్రవహిస్తూ ఉంటుందని, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాగులో నీటిమట్టం పెరిగిందని గ్రామస్థులు చెబుతున్నారు. వాగు భయంతో దాటలేక మహిళలు, వృద్ధులు, పిల్లలు స్మశానం వరకు చేరుకోలేక వాగుకు అవతల ఒడ్డునే నిలబడి పోయి మృతి చెందిన తమ బంధువుల కడచూపు నోచుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల గ్రామానికి చెందిన పాత్రికేయుడు బలుపునూరి కృష్ణారెడ్డి తల్లి బలుపునూరి సరస్వతి దేవి మృతి చెందడంతో ఆమె అంత్యక్రియలు నిర్వహించడానికి పాడేతో బొద్దుల వాగు దాటేందుకు అవస్థలు పడ్డారు. గ్రామ ప్రజలు ఎప్పటి నుండో స్మశానానికి పోయే దారిలో ఉన్న బొద్దుల వాగుపై వంతెన నిర్మించాలని ఎన్నోసార్లు అధికారులు, రాజకీయ నాయకులకు విజ్ఞప్తి చేసినా ఎవరూ పట్టించుకోలేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ ఆవేదన అర్థం చేసుకుని సంబంధిత అధికారులు స్పందించి స్మశానానికి వెళ్లే దారిలో వాగుపై వంతెన నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

సంతమాగులూరులో దోమల మందు చల్లిస్తున్న సర్పంచి

సొంత నిధులతో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండల కేంద్రమైన సంతమాగులూరు సర్పంచి పుచ్చకాయల నాగేశ్వరరావు తన సొంత నిధులతో గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా తన వంతుగా దగ్గర ఉండి అభివృద్ధి పనులు చేయిస్తున్నారు. ఇంతకు ముందు సర్పంచి జమ్ముల నాగరాజు రెండున్నరేళ్ల కాలం ముగియగా ఉప సర్పంచిగా ఉన్న నాగేశ్వరరావు ఏడు నెలల క్రితం సర్పంచిగా బాధ్యతలు చేపట్టారు. దోమలు ప్రబల కుండా ప్రతి వీధికి బ్లీచింగ్, పాగింగ్ పనులు చేపట్టారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు, రజకుల కళ్యాణ మండపానికి సీలింగ్ ఫ్యాన్లు, ముస్లిం స్మశాన వాటికకు ప్రహరీ గోడ, వీధిలైట్లు, వీధుల వెంట ఉన్న సైడ్ కాలువలు మరమ్మత్తులు వంటి పనులు చేపట్టారు. సచివాలయాల సిబ్బందికి కుర్చీలు బహూకరించారు. తాను సర్పంచిగా ఉన్నప్పటి నుండి ఇప్పటికీ రూ.6లక్షలకుపైగా తన సొంత నిధులు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేయించినట్లు తెలిపారు. గ్రామంలో 10వేల మంది జనాభా నివసిస్తున్నారు. 14వార్డులు కలిగి 6 వేల మంది ఓటర్లు ఉన్నారు. గతంలో ఏ సర్పంచి చేయని అభివృద్ధిని చేస్తున్నందుకు గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.

ఆలయానికి రూ.2.25లక్షల విరాళం

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండ శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవస్థానం రాతి ముఖ మండపం నిర్మాణానికి ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం కొలచనకోట గ్రామానికి చెందిన బత్తిని వెంకటప్పయ్య, బుల్లెమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు ప్రసాద్ ధర్మపత్ని నిర్మల రూ.2,25,116 విరాళాన్ని సహాయ కమీషనర్, కార్యనిర్వహణ అధికారికి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏలూరి చొరవతో ఆర్‌బి చానల్‌లో పూడిక తీత

ప్రజాశక్తి - ఇంకొల్లు, చినగంజాం

రైతుల అభ్యర్థనకు ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు స్పందించారు. చిన్నగంజాం మండలంలోని ఆర్‌బి ఛానల్ కాలువ మరమ్మత్తు పనులకను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి చివరి భూములకు నీరందేలా చర్యలు చేపట్టారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సంతరావురు లాకుల నుంచి కడవకుదురు వరకు ఉన్న రాజు బంగారుపాలెం కాలువ (ఆర్బి ఛానల్)లో గుర్రపు డెక్కతో నిండిపోయిన విషయాన్ని రైతులు ఎంఎల్ఎ ఏలూరి దృష్టికి తెచ్చారు. చివరి భూములకు నీరు రాక పోవడంతో గత ఐదేళ్లుగా పంట భూములన్ని బీడుగా మారాయని తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయని, కాలువ మరమ్మత్తులు (పూడిక) చేయించాలని సంతరావూరు, కడవకుదురు గ్రామాల రైతులు కోరారు. సంతరావురు లాకుల నుంచి కడవకుదురు వరకు ఉన్న ఆర్‌బి ఛానల్‌లో ఐదేళ్లుగా గుర్రపు డెక్క, పిచ్చి మొక్కలు, పేరుకపోయాయని వివరించారు. కాలువ అడుగు భాగంలో ఇసుక మేటలు వేయడంతో చివర భూములకు నీరు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు పండే భూములు సైతం నీరు లేక బీటలు వారుతున్నాయని చెప్పారు. దీనికి స్పందించిన ఆయన జలవనుల శాఖ అధికారులతో మాట్లాడారు. కమాండ్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్ నిధులు రూ.5 లక్షలతో ఆర్‌బి చానల్లో గుర్రపు డెక్క, పిచ్చి మొక్కలు, ఇసుక మేటలను తొలగించారు. చివరి భూములకు సైతం నీరు పారేలా యుద్ధ ప్రాతిపదికన పనులు చేయించారు. రైతులు సమస్యను విన్న ఎంఎల్ఎ వెంటనే ఆగమేఘాల మీద పనులు మొదలుపెట్టించారని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. వారం రోజుల్లోనే ఏడు కిలో మీటర్ల ఆర్‌బి చానల్‌ను రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చారని రైతుల ఆనందం వ్యక్తం చేశారు. వెయ్యి ఎకరాలు భూమి సాగులోకి వస్తుందని రైతులు పేర్కొన్నారు.

పూడిక తీయకు ముందు ఆర్‌బి ఛానెల్ కాలువ

పూడిక తీసిన తర్వాత ఆర్‌బి ఛానెల్ కాలువ

ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలి

ప్రజాశక్తి - అద్దంకి

ఈ నెల 15లోపు ఈ పంట నమోదు చేయించుకోవాలని ఎఒ కొర్రపాటి వెంకట కృష్ణ తెలిపారు. మండలంలోని కుంకుపాడులో ఈ పంట నమోదును బుధవారం ఆయన పరిశీలించారు. ఈ పంట నమోదు చేయించుకునే వారికి మాత్రమే ఫసల్ భీమా వర్తిస్తుందని తెలిపారు. గిట్టుబాటు ధర, పంటల భీమా, ఇన్ పుట్ సబ్సిడీ, సున్నా వడ్డీ పథకాలు వర్తిస్తాయని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

రైతులతో మాట్లాడుతున్న ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ

ర్యాలి నిర్వహిస్తున్న పోస్టల్ ఉద్యోగులు

బీమాను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

భారతీయ తపాలా శాఖ గ్రామీణ ప్రజల కోసం అందిస్తున్న భీమా పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చీరాల సబ్ డివిజన్ అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ జి శ్రీనివాసరావు కోరారు. స్థానిక సబ్ పోస్టుమాస్టర్ గోనుగుంట అక్కయ్య ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద ప్రజలకు బుధవారం అవగాహన కల్పించారు. ముందుగా బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, సబ్ పోస్ట్ మాస్టర్లతో కలిసి గన్నవరం రోడ్డులోని పోస్ట్ ఆఫీస్ నుండి ఎంపిడిఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. గ్రామీణ ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పోస్ట్ ఆఫీస్ ద్వారా అందిస్తున్న పొదుపు పథకాలు, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకాల ద్వారా అతి తక్కువ ప్రీమియంతో అధిక రాబడి వచ్చేలా గ్రామీణ ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పొదుపు, ఇన్సూరెన్స్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఓ గోరికపుడి నితిన్, మార్టూరు సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని 18 గ్రామాల పోస్ట్ మాస్టర్లు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక ఉత్సవాలు

ప్రజాశక్తి - కొల్లూరు

మండల కేంద్రమైన కొల్లూరు శ్రీ కాకతీయ కళ్యాణ మండపం వద్ద బుధవారం జరిగిన వినాయక పూజల్లో రాప్తాడు ఎంఎల్ఎ పరిటాల సునీత, తెనాలి తెలుగుదేశం ఇన్చార్జి, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కనగాల మధుసూదన్ ప్రసాద్, తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రంగనాయకులు విగ్రహానికి నివాళులర్పిస్తున్న జంజనం

రంగనాయకులుకు ఘన నివాళి

ప్రజాశక్తి- చీరాల

పద్మశాలి పితామహుడు ఆకురాతి రంగనాయకుల స్వామి 144వ జయంతి మండలంలోని ఈపురుపాలెం గాంధీపార్కు ఆవరణలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మాజీ ఎంపీపీ దామర్ల శ్రీకృష్ణ అధ్యక్షత వహించారు. సభలో చీరాల మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పద్మశాలి పితామహుడు ఆకురాతి రంగనాయకుల స్వామి జయంతి జరుపుకోవడం పద్మశాలీలుగా తమ ఆచారంగా జరుగుతుందని అన్నారు. పూర్వ కాలంలోనే కుల పెద్దగా, సమాజ సేవకునిగా రంగనాయకుల స్వామి పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారని అన్నారు. ఈపూరుపాలెం గ్రామానికి అవసరమైన పంచాయతీ భవనానికి, కూరగాయల మార్కెట్‌కు స్థలాన్ని ఆయన ద్వారానే సేకరించారని అన్నారు. కోటప్పకొండ దేవాలయం వద్ద పద్మశాలి అన్నదాన సత్రాన్ని నిర్మించడానికి కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఆకురాతి రామ కోటేశ్వరరావు, నారాయణస్వామి, మంగళగిరి నుంచి వచ్చిన ఆకురాతి వంశస్థులు శంకర్రావు, నాగేంద్రరావు, వాసు, రామలింగేశ్వరరావు, మాజీ సర్పంచి గుద్దంటి సరోజిని, జడ్పిటిసి ఆకురాతి పద్మిని, మాజీ సర్పంచి పాలపర్తి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు గోలి వెంకట్రావు, కాటూరి వెంకటేశ్వర్లు, తిరుమల పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిపూటీ డిఇఒ శ్రీనివాసరావు

డిప్యూటీ డిఇఒ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని తిమ్మాయపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాలను చీరాల డిప్యూటి డిఇఒ అబ్బరాజు శ్రీనివాసరావు ఆకస్మికంగా బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినులతో ఆయన మాట్లాడారు. ఆడపిల్లల చదువు ఆవశ్యకతను గురించి వివరించారు. ఆడపిల్లలు చదువుకోవటం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. కళాశాల విద్యార్థినుల ప్రగతి, నమోదు గూర్చి సంతృప్తి తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఒ బి సుధాకరరావు, హెడ్మాస్టర్లు కెవి శ్రీనివాసరావు, పెంట్యాల గంగాధర్, ఊటుకూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డిఇఒ

సంతమాగులూరు : పాఠశాలల్లో పిల్లల డ్రాప్ అవుట్స్ లేకుండా చూడాలని చీరాల ఉప విద్యాశాఖాధికారి అబ్బరాజు శ్రీనివాసరావు హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులకు సూచించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఏల్చూరు జెడ్‌పి ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాల్లో ప్రతిరోజు సాయంత్రం స్టడీ అవర్లు పెంచాలని తెలిపారు. అంతేకాక విద్యార్థుల రోల్ పెంచాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యా బోధన చేసి మంచి ఫలితాలు వచ్చే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ వేమవరపు కోటేశ్వరరావు, దారా దినేష్ కుమార్, హెచ్‌ఎంలు పి సుధారాణి, దారా బాలయ్య పాల్గొన్నారు.

వికసిత ఆంధ్ర ప్రదేశ్‌పై పోటీలు

ప్రజాశక్తి - పంగులూరు

వికసిత్ ఆంధ్ర ప్రదేశ్– 2047 అంశంపై స్థానిక ఎంఇఒ కార్యాలయంలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను ఎంఇఒ కె నాగభూషణం, జి వీరాంజనేయులు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. వ్యాసరచన పోటీలో బూదవాడ జెడ్‌పి ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి జి మురళీకృష్ణ సాయిరాం మొదటి స్థానాన్ని, చందలూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని చల్లా గాయత్రి ద్వితీయ బహుమతి పొందారు. వక్తృత్వ పోటీలో బూదవాడ జెడ్‌పి ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి ఎస్‌కె సమీరా, కొండ మంజులూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి సిహెచ్ పవన్ గోపికృష్ణ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారని ఎంఇఒ కె నాగభూషణం, జి వీరాంజనేయులు తెలిపారు. పోటీల్లో మొదటి స్థానాన్ని సాధించిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు అర్హులని తెలిపారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అద్దంకి : వికసిత ఆంధ్ర ప్రదేశ్ 2047 అంశంపై పాఠశాల స్థాయిలో వ్యాస రచన, వక్తృత్వం పోటీలు స్థానిక ఎంఇఒ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఎంఇఒ భూదాటి సుధాకరరావు ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులను అభినందించారు. వ్యాస రచన పోటీలో తిమ్మాయిపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థి ఎ తన్మయి, అద్దంకి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థి టి ఖ్యాతి, ప్రకాశం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థి కె షణ్ముఖప్రియ ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచారు. వకృత్వ పోటీలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని వి లక్ష్మి, ప్రకాశం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి కె షణ్ముఖప్రియ, అద్దంకి జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థి ఎ సాయిసూర్యతేజ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందినట్లు తెలిపారు. జెడ్‌పి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రంగిశెట్టి శ్రీనివాసరావు, మిట్టా కామేశ్వరశర్మ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

భట్టిప్రోలు : వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 అంశంపై వ్యాస

పంగులూరులో విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

రచన, వక్తృత్వ పోటీలు బుధవారం నిర్వహించారు. మండల స్థాయిలో టిఎం రావు ఉన్నత పాఠశాల్లో నిర్వహించిన పోటీల్లో ఎంఇఒ ఎన్ దేవరాజ్, పాఠశాల హెచ్‌ఎం సి రామ కోటేశ్వరరావు, సూరేపల్లి విపి అండ్ జివిఎస్‌ఎం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కె శ్రీనివాసశర్మ మాట్లాడారు. మైలవరం జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థిని ఆర్ సాయి నాగశ్రీ, టిఎం రవాణా పాఠశాల విద్యార్థిని పి గీతిక, సూర్యపల్లి విపి అండ్ జివిఎస్‌ఎం ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎస్ నవ్య ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించినట్లు ఎంఈఓ తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని పొందిన విజేతలు ఈనెల 13న జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలకు హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు.

చీరాల : విద్యార్థి దశ నుండే చదువుతోపాటు క్రీడలు, పోటీ పరీక్షల్లో రాణించాలని ఎంఈఓ సుబ్రహ్మణ్యేశ్వరరావు అన్నారు. వికసిత ఆంధ్రప్రదేశ్ 2047లో అంశంపై స్థానిక ఎన్‌ఆర్ అండ్ పిఎం హై స్కూలులో 6నుండి 10వ తరగతి విద్యార్థులకు బుధవారం పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో వెంకట అనిత, పి సెహెచ్ శివరాం, జి యస్వతి సాయి లక్ష్మి, ఉపన్యాస పోటీల్లో హేమ, గీతా లక్ష్మి, ఎస్ రిషిక ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ వెంకటేశ్వరరెడ్డి, ఎం వెంకటేశ్వర్లు పాల్గొనగా యామిని, పద్మావతి, శ్యామల న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

మురళీమోహన్‌కు విశ్వశాంతి అభినందన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఎంతో మంది విద్యార్థులు ఉపాధ్యాయులకు డిజిటల్ కంటెంట్ అందించడంలో కృషిచేసిన ఎపిఎస్ఎస్‌టిఎఫ్ అధ్యక్షులు గుర్రం మురళీమోహనరావును అభినందించుకోవడం గర్వంగా ఉందని స్థానిక విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ ఎంపీ వెంకటరావు అన్నారు. వరదల కారణంగా ఉపాధ్యాయ దినోత్సవం బుధవారం జరుపుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థానంలో చేరుకోవడానికి కృషి చేసి జాతీయ ఆర్థిక, అక్షరాస్యతలో 14 మంది జాతీయస్థాయిలో ప్రతిభ సాధించడానికి కృషి చేసిన సందర్భంగా ఎంఇఒగా అందరి మనల్ని పొందుతున్న ఎంఈఓ నీలం దేవరాజును అభినందించారు. ఎంతోమంది విద్యార్థులు, ఉపాధ్యాయులకు డిజిటల్ కంటెంట్ అందించడంలో చేసిన మురళీమోహన్‌ను అభినందించారు. విద్యార్థులకు క్విజ్,

గుర్రం మురళీమోహన్‌ను అభినందిస్తున్న వెంకటరావు

ఎన్ఎంఎంఎస్, టాలెంట్ టెస్టుల్లో ప్రతిభ చూపారని పేర్కొన్నారు. ఎపిఎస్ఎస్‌టిఎఫ్ ఫోరం తరపున వరద ప్రాంతాల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు బుక్స్, బ్యాగ్స్ పంపిణీ చేసిన సందర్భంగా మురళీమోహన్‌కు ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి సత్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఫణి పార్థసారథి, ఝాన్సీ, బోస్ పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

వరి రైతులు పంట నీట మునిగి తీవ్రంగా నష్టపోయారని, ఇప్పటికే తీసుకున్న రుణాలను రద్దు చేసి భీమా వర్తిప చేయాలని, కొత్త రుణాలు ఇవ్వాలని సిపిఐ బృందం డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరి పంట నష్ట పోయిన మాగాణీ రైతులను బృందం పర్యటించి బుధవారం పరిశీలించింది. యుద్ధ ప్రాతిపదికన రైతులను ఆదుకోవాలని సిపిఐ బృందం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. భట్టిప్రోలు, అద్దేపల్లి గ్రామాల్లో వర్షాల కారణంగా గత వారం రోజులుగా నీట మునిగి ఉన్న వరి పోలాలను బృందం పరిశీలించి జరిగిన నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పి నాగాంజనేయులు, గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ వరిపైరు కుళ్ళీ దుర్గంధం వేదజల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట సాగుకోసం ఇప్పటికే రూ.20వేలు పెట్టుబడులు పెట్టడం జరిగిందని అన్నారు. దెబ్బతిన్న పైరును చూసి అన్నదాత కన్నీరు పెడుతున్నా డని ఆవేదన చెందారు. నియోజకవర్గంలో 30వేల ఎకరా లకుపైగా వరి పంటకు అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చినట్లు చెప్పారు. వరద బాధిత ప్రజానీకాన్ని ఆదుకున్న విధంగానే యుద్ధ ప్రాతిపదికన రైతాంగాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పంట నష్టపోయిన రైతుల బ్యాంకు రుణాలను రద్దు చేసి కొత్త రుణాలను మంజూరు చేయా లని కోరారు. తిరిగి పంటలను సాగు చేసుకునేందుకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు నూరు శాతం సబ్సిడీపై అందించాలని కోరారు. గ్రామాన్ని యూనిట్ చేసి పంటల భీమా ఫదకం వర్తింపచేయాలని ప్రభుత్వా నికి విజ్ఞప్తి చేశారు. మురుగు కాలువలకు మరమ్మతులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి బండారు శ్రీనివాసరావు, రైతులు బ్రహ్మయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టైర్‌బటన్ మీదపడి ఎన్‌హెచ్ అధికారికి గాయాలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

లారీ టైర్ బటన్ మీదపడి బైక్‌పై వెళుతున్న వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన మార్టూరు సమీపంలోని అమరావతి స్పిన్నింగ్ మిల్ వద్ద చోటు చేసుకుంది. హైవే అంబులెన్స్ సిబ్బంది సమాచారం ప్రకారం మార్టూరుకు చెందిన చౌదరి సింహపురి ఎక్స్ ప్రెస్ వే లిమిటెడ్ నిర్వహిస్తున్న బొల్లాపల్లి టోల్ ప్లాజాలో రూట్ పెట్రోలింగ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నాడు. బుధవారం ఉదయం విధులకు హాజరయ్యేందుకు తన బైకుపై బొల్లాపల్లి వెళుతున్నాడు. ఈ క్రమంలో ముందు వెళుతున్న లారీ టైర్‌కు ఉన్న బటన్ ఒక్క సారిగా ఊడి చౌదరి బైకుకు తగలడంతో బైక్ అదుపుతప్పి క్రిందపడి పోయింది. ప్రమాదంలో గాయపడిన చౌదరిని హైవే అంబులెన్స్ సిబ్బంది మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఎంపిడిఒకు డిడి అందజేస్తున్న రాయల్ స్కూల్ ప్రిన్సిపల్

బాధితులకు విద్యార్థుల విరాళం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

విజయవాడ వరద బాధితులకు అండగా చేయూత అందించేందుకు స్థానిక రాయల్ హై స్కూల్ విద్యార్థులు ముందుకు వచ్చారు. పాఠశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ పి రవీంద్ర బాబు, ఇంచార్జి కె మధుబాబు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు రూ.1.20వేల నగదును డిడి రూపంలో ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేశారు. స్థానిక ఎంపిడిఓ గోరికపూడి నితిన్‌కు డిడిని బుధవారం అందజేశారు. చిన్నారుల కృషికి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల తోడ్పాటు అందించడం పట్ల రాయల్ ఎడ్యుకేషనల్ సొసైటీ యాజమాన్యాన్ని ఎంపిడిఓ నితిన్ అభినందించారు.

భట్టిప్రోలు : ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు నిరాశ్రయులైన బాధితులను ఆదుకోవడానికి స్థానిక టిఎం రావు ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం విరాళాల సేకరణ చేపట్టారు. ఎంఈఓ నీలం దేవరాజు విద్యార్థులతో విరాళాల సేకరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులను మానవతా దృక్పథంతో ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు. ఉన్నత పాఠశాల విద్యార్థులు సమిష్టి కృషితో విరాళాల సేకరణ చేపట్టడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సి రామ కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, ఇతర ఉపాధ్యాయులు ఉన్నారు.

వర్గీకరణపై పునఃసమీక్షించాలి

ప్రజాశక్తి - రేపల్లె

ఎస్సీ, ఎస్టీల వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు పునసమీక్షించాలని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి న్యాయవాదుల విభాగం ప్రతినిధులు డిమాండ్ చేశారు. వర్గీకరణను వ్యతిరేకిస్తూ న్యాయవాదులు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం నిరసన చేపట్టారు. వర్గీకరణకు వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీలో పోరాటం చేస్తున్న బిఎస్‌పి, ఆజాద్, సమాజ్ వాదీ పార్టీ, లోక్ జనశక్తి అధినేతలు బెహన్జి మాయావతి, చంద్రశేఖర్ ఆజాద్, రావణ్, చిరాగ్ పాశ్వాన్ ఇతర జాతీయ నాయకులు చేస్తున్న పోరాటానికి తాము పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయ అధికారులకు వర్గీకరణను వ్యతిరేకిస్తూ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు దోవా రమేష్ రాంజీ, కర్రా ప్రతాప్, నాలాది పోతురాజు, పెరికల జీవన్ కుమార్, గుమ్మడి కుమార్ బాబు, కొనకాల ప్రసాద్, ఎడ్ల గోపిరాజు, ఎం చిన్న నాంచారయ్య, కర్రా బాబురావు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌కు విరాళం అందజేస్తున్న టంగుటూరు మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్

వరద బాధితుల కోసం

విరాళాలు అందజేత

ప్రజాశక్తి- టంగుటూరు

విజయవాడ వరద బాధితులకు కొండపి నియోజకవర్గ పరిధిలోని పొన్నలూరు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు తమ వంతుగా విరాళాలు అందజేశారు. వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దామచర్ల సత్య ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్‌ను బుధవారం కలిసి చెక్కులు అందజేశారు. టిడిపి పొన్నలూరు మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు ఆధ్వర్యంలో టిడిపి మండల కమిటీ తరపున రూ. 5,80,000, పైరెడ్డిపాలెం గ్రామ టిడిపి తరపున రూ.81,000, పసల వెంకట్రావు రూ. 50,000 విరాళం అందజేశారు. అదేవిధంగా టంగుటూరు మండలం మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్ 3,00,000, తెలుగు యువత సంతనూతలపాడు నియోజకవర్గ అధ్యక్షుడు ఎనికపాటి కష్ణ రూ.50,000 చెక్కును అందజేశారు. చంద్రబాబు నాయుడు పడుతున్న కష్టానికి ఉడతా భక్తిగా తమ వంతు సాయం అందించినట్లు దాతలు తెలిపారు. ఈ సందర్భంగా విరాళాలు అందజేసిన నాయకులు, కార్యకర్తలను మంత్రి నారా లోకేష్ అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, దామచర్ల సత్య మాట్లాడుతూ సమాజ సేవ చేయడంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. మానవతా దక్పథంతో ముందుకొచ్చి వరద బాధితులకు విరాళాలు అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు.

విజయవాడ వెళ్లిన

కార్మికులను వెనక్కి రప్పించాలి

కార్పొరేషన్ కమిషనర్‌కు సిఐటియు నాయకుల వినతి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

విజయవాడలో వరద ముంపు వల్ల వచ్చిన వ్యర్థాలను శుభ్రం చేసేందుకు అక్కడికి వెళ్లిన ఒంగోలు మున్సిపల్ పారిశుధ్య కార్మికులను వెనక్కి రప్పించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) నాయకులు బుధవారం కార్పొరేషన్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షుడు టి. మమేష్ మాట్లాడుతూ విజయ వాడలో పారిశుధ్య పనులు నిర్వహించేందుకు ఒంగోలు నుంచి 300 మంది కార్మికులను పంపినట్లు తెలిపారు. గత తొమ్మిది రోజులుగా కార్మికులు అక్కడే పనిచేస్తున్నారని వివరించారు. వారికి అక్కడ సరైన వసతులు కల్పించలేదని, అల్పాహారం, భోజనం బాగలేక కార్మికులు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. గత మూడు మూడు రోజులుగా సిఐటియు రాష్ట్ర నాయకులు కార్మికులకు వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నట్లు తెలిపారు. కార్మికులు పడుతున్న ఇబ్బందులను మున్సిపల్ మంత్రి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా వారు పట్టిపట్టనట్లు వ్యవ హరిస్తున్నారని విమర్శించారు. కార్మికులకు జ్వరాలు వస్తున్నాయని, నీటిలో నానడం వల్ల కాళ్ల పాచి ఇబ్బంది పడుతున్నారని వివరించారు. కార్మికులకు కనీసం మెడికల్ క్యాంపు పెట్టలేదని, మందులు ఇవ్వడం లేదని

కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు

పేర్కొన్నారు. కార్మికులను దుర్భాషలా డుతున్నారని, పని చేయకపోతే పనిలోనుంచి నిలిపివేస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. తక్షణమే విజయవాడలో ఉన్న మున్సిపల్ కార్మికులను స్వస్థలమైన ఒంగోలు తీసుకు రావాలని కోరారు. కార్మికులను తీసుకు వచ్చేందుకు అధికారులు చర్యలు తీసుకోకపోతే యూనియన్ నాయకత్వం రంగంలోకి దిగి కార్మికులను ఒంగోలు తీసుకు వస్తామని స్పష్టం చేశారు. విజయవాడ వెళ్లి పని చేసిన కార్మికులకు ఒక నెల వేతనం బోనస్‌గా ఇవ్వాలని, ఐదు రోజులు సెలవుతో కూడిన వేతనం ఇవ్వాలన్నారు. మెడికల్ క్యాంపు నిర్వహించి మందులు ఇవ్వాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన కమిషనర్ కార్మికులను ఒంగోలుకు తిరిగి పంపించే విషయమై మున్సిపల్ ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరుపుతున్నానని చెప్పారు. సమస్య పరిష్కా రానికి చర్యలు తీసుకుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, నగర కార్యదర్శి తేళ్ల విజయమ్మ, రాష్ట్ర నాయకురాలు యు.కుమారి, కె.సామ్రాజ్యం, బి.దివ్య, నిర్మల, ఆదిలక్ష్మి, సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

దోర్నాలలో కలెక్టర్ విస్తృత పర్యటన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పెద్దదోర్నాల మండలంలో మంగళవారం విస్తృతంగా పర్యటించారు. తొలుత మండల పరిధిలోని రామచంద్రకోట గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతు అంబటి తిరుపతి రెడ్డి సాగు చేసిన జామ పంటను పరిశీలించారు. అనంతరం రైతుతో మాట్లాడారు. జామ సాగుకు ఎకరానికి ఎంత ఖర్చు అవుతుంది, సంవత్సరానికి ఎంత ఆదాయం వస్తుంది తదితర వివరాల గురించి రైతును అడిగి తెలుసుకున్నారు. జామ సాగుకు ప్లాంటేషన్‌కు జాతీయ ఉపాధి హామీ పథకం కింద రైతుకు మూడు సంవత్సరాలకు గాను రూ.4.57 లక్షల రూపాయలు నూరు శాతం సబ్సిడీతో మంజూరు చేసినట్లు ఏపీడీ నిర్మల కలెక్టర్‌కు వివరించారు. మొదటి సంవత్సరం రూ. 2.34 లక్షలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. మార్కాపురం డివిజన్ పరిధిలో ఉద్యాన పంటలను ప్రోత్సహించేలా జాతీయ ఉపాధి హామీ చట్టం

వైద్యులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఏపీడీ నిర్మలను ఆదేశించారు. అనంతరం ఇటీవల భారీ వర్షాల కారణంగా చిన్న దోర్నాల గ్రామం వద్ద దెబ్బతిన్న తీగలేరు వాగు చప్టాను కలెక్టర్ పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్న దోర్నాల గ్రామం వద్ద ఎండిపోయిన బోరు బావికి వాటర్ రీఛార్జ్ నిర్మాణ పనులకు కలెక్టర్ శంకుస్థాపన చేశారు. పడిన వర్షం నీటిని బోరు బావులకు రీఛార్జ్ అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. అనంతరం పెద్దదోర్నాల జూనియర్ కళా శాలను సందర్శించారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కళాశాల ఆవరణలో నిర్మించిన ఇంకుడు గుంతను పరిశీలించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. బాగా చదువుకొని మంచి భవిష్యత్ పొందాలని విద్యార్థులకు సూచించారు. కళాశాలలో ఇంటర్మీడియట్, డిగ్రీ క్లాసులు నిర్వహిస్తునందున తరగతి గదులు సరిపోవడం లేదని అదనపు గదులు అవసరమని కళాశాల ప్రిన్సిపల్ కలెక్టర్ దష్టికి తీసుకెళ్లారు. తగిన చర్యలు తీసుకోవాలనికలెక్టర్ సబ్ కలెక్టర్‌కు సూచించారు. అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. హాస్పిటల్‌లో మౌలిక సదుపాయాలు, ఒపి, ఐపి బ్లాకులు, ఎమర్జెన్సీ వార్డులతో పాటు పలు విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ఎపిఎంఎస్ఐడిసి కల్పించే సదుపాయాలు, అలాగే వైద్య సిబ్బంది సంఖ్య తదితర వివరాల గురించి ఆసుపత్రి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి వైద్య సదుపాయాలపై, వైద్యులు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. వైద్య సేవలు అందించడంలో అనేక పిర్యాధులు వస్తున్నాయని, అలసత్వం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టర్ వెంట మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రినాగ్, డిఎల్‌డిఒ సాయికుమార్, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, ఎంపిడిఒ నాసర్‌రెడ్డి, తహశీల్దారు శాంతి, టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి, నాయకులు భట్టు సుధాకర్‌రెడ్డి, షేక్ మాబు, దొడ్డా శేషాద్రి, చంటి, శ్రీనివాస యాదవ్, అంబటి వీరారెడ్డి, మౌలాలి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న కలెక్టర్

బీసీ సంక్షేమాధికారికి వినతి పత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

బీసీ సంక్షేమాధికారికి ఎస్‌ఎఫ్‌ఐ నేతల ఫిర్యాదు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

విద్యార్థులకు మెనూ అమలు చేయకుండా మహిళా వర్కర్ పట్ల వేధింపులకు పాల్పడుతున్న సిఎస్‌పురం బీసీ బాలుర హాస్టల్ వార్డెన్ చెన్నయ్యపై చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమాధికారి అంజలను ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్. వినోద్ కోరారు. బీసీ సంక్షేమాధికారిని బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా కమిటీ నాయకులు మంగళవారం సిఎస్‌పురం లోని బీసీ బాలుర హాస్టల్‌ను సందర్శించినట్లు తెలిపారు. మెనూ ప్రకారం పెట్టాల్సిన ఇడ్లీ పెట్టకుండా పచ్చడి అన్నం పెట్టారన్నారు. హాస్టల్ సమీపంలోని విద్యార్థులనూ చేర్చుకున్నారని, వీరందరూ రాత్రికి హాస్టల్‌లో ఉండటం లేదన్నారు. ఉన్న విద్యార్థులకు కూడా సక్రమంగా భోజనం పెట్టడం లేదన్నారు. వార్డెన్ సక్రమంగా విధులకు హాజరు కావడం లేదని తెలిపారు. సంబంధిత ఎబిసిడబ్ల్యు చూసి చూడనట్టుగా ఉండటంతో హాస్టల్ ను పూర్తిగా గాలికి వదిలేశారన్నారు. అక్కడే పని చేస్తున్న మహిళా వర్కర్‌ను లైంగిక వేధింపులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని ఎబిసిడబ్ల్యు దష్టికి తీసుకు పోయిన పట్టించుకోలేదన్నారు. దీంతో ఆమహిళ ఎస్ఎఫ్ఐ నాయకుల దష్టికి తీసుకు వచ్చారన్నారు. జిల్లా బీసీ సంక్షేమాధికారి అంజల మాట్లాడుతూ ఈ విషయాలపై విచారణ చేస్తామన్నారు. మహిళా వర్కర్ల రక్షణకు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్‌ను కలిసిన వారిలో ఎస్ఎఫ్ఐ ఒంగోలు నగర కార్యదర్శి బండి వీరాస్వామి, నగర కమిటీ సభ్యుడు విజయ్ ఉన్నారు.